ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -69 పేజీలు - 08 వెల - 06/-

శనివారం 21 జూన్ 2025


## అసాంఘిక శక్తులను అణచివేస్తాం



- మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అసాంఘిక శక్తులకు మద్దతుగా
- మాట్లాడడం కూడా నేరమే... అది మర్చిపోవద్దు
- సినిమా డైలాగులు నిజ జీవితంలో కుదరవని హితవు
- అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిక
- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం

2లో

# 'యోగాంధ్ర'తో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది...

## కూటమి నేతలను అభినందించిన మోదీ

**విశాఖ చేరుకున్న ప్రధాని ఘనస్వాగతం పలికిన చంద్రబాబు, పవన్, లోకేశ్**

**ఏపీ నేతల సమష్టి కృషి ప్రశంసనీయమన్న ప్రధాని మోదీ**



**నేడు విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం**



విశాఖపట్నం, **జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)** యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విశాఖ ఎంపీ భరత్‌లతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, దీని ద్వారా ప్రపంచం ఏపీ వైపు చూసేలా చేశారని ప్రధాని మోదీ అభినందించారు. ఏపీ నేతల సమష్టి కృషి, పనితీరు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. అంతకుముందు, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ శుక్రవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఘన స్వాగతం పలికారు. మిగతాది 2లో...



2లో

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర
-ఇంగ్లీష్ ఒక వారధిలాంటి భాష మాత్రమే
అమిత్ వాఖ్యలకు రాహుల్ కౌంటర్

# చర్చలకు సిద్ధం..

## కానీ ఆ హక్కులు వదులుకునే ప్రసక్తి లేదు: రేవంత్ రెడ్డి

**గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి**

**పీఎఫ్ఆర్ ఇచ్చే ముందు తెలంగాణను సంప్రదించకపోవడమే వివాదానికి కారణమని వెల్లడి**

**ఈ నెల 23న కేబినెట్ సమావేశం అనంతరం ఏపీని చర్చలకు ఆహ్వానిస్తామన్న సీఎం**

**రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని స్పష్టీకరణ**



న్యూఢిల్లీ,, **జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)** గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరితోనూ వివాదాలు కోరుకోవడం లేదని, అయితే తెలంగాణ హక్కులను మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలుత తెలంగాణను సంప్రదించకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక సాధ్యసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్) సమర్పించడమే ప్రస్తుత వివాదానికి మూలకారణమని రేవంత్ రెడ్డి అన్నారు. మిగతాది 2లో...

## 25 వేల మంది విద్యార్థులతో సూర్యనమస్కారాల ప్రపంచ రికార్డు...



2లో

- ఇది గర్వించాల్సిన రోజన్న మంత్రి నారా లోకేశ్
- విశాఖలో విద్యార్థుల అపూర్వ యోగా ఘట్టం
- గిరిజన విద్యార్థుల ప్రతిభను కొనియాడిన మంత్రి నారా లోకేశ్
- ప్రధాని మోదీకి కానుకగా గిన్నిస్ రికార్డును అందిస్తామని వెల్లడి

జగన్ పర్యటన సందర్భంగా మృతి చెందిన

## సింగయ్య కుటుంబానికి రూ. 10 లక్షల చెక్

అందించిన అంబటి
సింగయ్య మృతిని కూటమి ప్రభుత్వం రాజకీయం చేస్తోందన్న అంబటి



కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని పార్టీ నేతల హామీ పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఆ పార్టీ కార్యకర్త మృతిచెందడం విషాదాన్ని నింపింది. మిగతాది 2లో...



2లో

## అమెరికా పర్యటన కంటే ఒడిశాకే ప్రాధాన్యత

- ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా.. నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు
- ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ మొదటి ఏడాది పాలనను కొనియాడిన ప్రధాని

# వైజాగ్‌కు కాగ్నిజెంట్

- 1,582 కోట్ల పెట్టుబడి.
- 8,000 ఉద్యోగాలు
- ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు సుముఖత
- ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం
- 2029 నాటికి కార్యకలాపాలు ప్రారంభం
- విశాఖలో ఎకరా 99 పైసలు చొప్పున
- 21.31 ఎకరాల కేటాయింపు: లోకేశ్



2లో

## ‘యోగాంధ్ర’తో ప్రపంచం

# ఏపీ వైపు చూస్తోంది...



(మొదటి పేజీ తరువాయి)

విమానాశ్రయం నుంచి ప్రధాని నేరుగా ఐఎన్ఎస్ దేగాకు చేరుకుని, అక్కడి నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లారు. ఈ రాత్రి ఆయన అక్కడే బస చేస్తారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం విశాఖపట్నం ఆర్కే బీచ్ రోడ్డులో నిర్వహించే భారీ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని యోగాసనాలు వేయనున్నారు. కార్యక్రమాలు ముగిసిన అనంతరం, ఉదయం 11:50 గంటలకు ఆయన ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

సుమారు 5 లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, తద్వారా ప్రపంచ రికార్డు సృష్టించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

**సాగర తీరం వెంబడి అపూర్వ ఘట్టం**

ఈ మెగా ఈవెంట్ కోసం విశాఖ ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం నుంచి విజయనగరం జిల్లా భోగాపురం వరకు సుమారు 34 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని యోగా వేదికగా తీర్చిదిద్దారు. బీచ్ రోడ్డులో మొత్తం 326 కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. ప్రతి 40 అడుగులకు ఒక చిన్న వేదికను నిర్మించారు. ఈ ఏర్పాట్ల దృష్ట్యా, శుక్రవారం (జూన్ 20) నుంచే బీచ్ రోడ్డులో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. కార్యక్రమంలో పాల్గొనేవారికి ముందుగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రవేశం కల్పిస్తారు. ప్రతిఒక్కరికీ ఉచితంగా యోగా మ్యాట్, టీ షర్టులు అందజేస్తారు.

**రూ.62 కోట్లతో విస్తృత ఏర్పాట్లు**

సుమారు 62 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పాల్గొనేవారి సౌకర్యార్థం 3 వేల తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి ఐదు కంపార్ట్‌మెంట్‌లకు ఒక వైద్య శిబిరాన్ని, ప్రధాన వేదిక వద్ద పది పడకల తాత్కాలిక ఆసుపత్రిని సిద్ధం చేశారు. ప్రజల తరలింపు కోసం 3,600 ఆర్టీసీ బస్సులతో పాటు 7,295 ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేశారు.

**వర్షం వచ్చినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

ఒకవేళ శనివారం వర్షం కురిస్తే, కార్యక్రమానికి అంతరాయం కలగకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మైదానంలో సుమారు 20 వేల మంది గిరిజన విద్యార్థులతో ప్రత్యేక యోగా కార్యక్రమం కూడా జరగనుంది. ఇక్కడ కూడా పది పడకల ఆసుపత్రిని నిర్మించారు.

**భద్రత, పర్యవేక్షణ**

ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖలో కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 10 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, బీచ్ రోడ్డు వెంబడి 2 వేల సీసీ కెమెరాలను అమర్చారు. కార్యక్రమ పర్యవేక్షణకు 26 మంది ప్రముఖ యోగా గురువులు, 1500 మంది శిక్షకులు, 6300 మంది వాలంటీర్లు సేవలందించనున్నారు. తూర్పు నౌకాదళం కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటోందిబీ వారి ఆధ్వర్యంలో 11 యుద్ధ నౌకలపై యోగా సాధన చేయనున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్ కోసం ఐఎన్ఎస్ దేగ నుంచి కమాండ్ గెస్ట్ హౌస్ వరకు పోలీసులు ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించారు.

ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ రికార్డు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాని మోదీ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, యోగా కార్యక్రమం కోసం బీచ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచామని ఆయన వివరించారు. ఈ అపూర్వ ఘట్టం ద్వారా యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# చర్చలకు సిద్ధం..

(మొదటి పేజీ తరువాయి)

“పీఎఫ్ఆర్ ఇచ్చే ముందే మాతో చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేది కాదు. కేంద్రానికి ఏపీ నివేదిక ఇవ్వగానే, కేంద్రం కూడా అన్ని రకాల చర్యలకు సిద్ధమవుతోంది” అని ఆయన వివరించారు. ఈ అంశంపై చర్చించేందుకు తమకు ఎలాంటి బేషజాలు లేవని, ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై మాట్లాడుకుందామని ఆయన సూచించారు. “ఒక రోజు కాదు, అవసరమైతే నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం” అని రేవంత్ రెడ్డి తెలిపారు.

ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుందని, ఈ భేటీలో బనకచర్ల అంశంపై సమగ్రంగా చర్చించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్‌ను అధికారికంగా చర్చలకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. “ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు” అని ఆయన అన్నారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు ఇప్పటికే అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసిందని ఆరోపించారు. “నీళ్లు, నిధుల పేరిట బీఆర్ఎస్ నేతలు మోసపూరిత సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకున్నారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని కేసీఆర్ అన్నారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కూడా గతంలో వ్యాఖ్యానించారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచ్చింది కేసీఆర్, హరీశ్ రావులే” అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను కృష్ణా జలాల్లో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీ అడిగితే మాజీ మంత్రి హరీశ్ రావు తప్పుపడుతున్నారని, ఆయన వాదనలో పసలేదని అన్నారు. 2023లో కేంద్రానికి హరీశ్ రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు.

“విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. దీనిపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. గోదావరిలో 968 టీఎంసీలు వాడుకునే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కానీ, కేటాయించిన నీటిని వాడుకునేందుకు అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదాలు తలెత్తుతున్నాయి” అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడమే ఉత్తమమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వివాద పరిష్కారానికి ఎలాంటి కాలపరిమితి లేదని స్పష్టం చేశారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. అధికారం కోల్పోయిన అసహనంతోనే హరీశ్ రావు విమర్శలు చేస్తున్నారని, తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీశ్ రావులేనని పునరుద్ఘాటించారు. కేటీఆర్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లైజనింగ్ అధికారిగా పని చేస్తున్నారని, కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ, అమిత్ షా గతంలో అన్నారని గుర్తుచేశారు. దీనిపై కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## 25 వేల మంది విద్యార్థులతో

# సూర్యనమస్కారాల ప్రపంచ రికార్డు...

విశాఖపట్నం, **జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

మనమంతా గర్వపడాల్సిన రోజని, యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూసిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 25 వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి చరిత్ర సృష్టించారని ఆయన కొనియాడారు. కూటమి ప్రభుత్వం జూన్ 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లాకు చెందిన 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సృష్టించే దిశగా అడుగులు వేశారు. ఈ రోజు గిరిజన విద్యార్థులను చూస్తుంటే వారి కమిట్‌మెంట్, పట్టుదల స్పష్టంగా కనిపిస్తున్నాయని మంత్రి లోకేశ్ ప్రశంసించారు. 108 నిమిషాల్లో 108 సూర్యనమస్కారాలు చేయడం అందరినీ ఆశ్చర్యపరిచిందని, ఒక్క పిలుపుతో వారంతా కష్టపడి దేశంతో పాటు ప్రపంచం మనవైపు చూసేలా చేసినందుకు ప్రభుత్వం తరపున విద్యార్థులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ చారిత్రాత్మక ప్రదర్శన ఒక ప్రపంచ రికార్డు అని, దీనిని శనివారం అధికారికంగా ప్రకటిస్తారని ఆయన వెల్లడించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులందరికీ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తరపున శుభాకాంక్షలు





తెలియజేశారు. విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎన్నడూ జరగని విధంగా నిర్వహించి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీని కోరారని, అందుకు అనుగుణంగానే ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని లోకేశ్ గుర్తుచేశారు. శనివారం (జూన్ 21) జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో 5 లక్షల మంది పాల్గొని మరో గిన్నిస్ రికార్డు సృష్టించబోతున్నారని ఆయన ప్రకటించారు. యోగా అనేది కేవలం ఆసనాలు కాదని, అది మన జీవన విధానమని, మనందరికీ క్రమశిక్షణ నేర్పుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఉన్నప్పుడు తన తండ్రి చంద్రబాబు తనతో యోగా చేయించేవారని, ఉదయాన్నే నిద్రలేవడం మొదట్లో కష్టంగా అనిపించినా, ఆయన నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదల వల్లే తాను ఈ రోజు ఈ స్థాయికి చేరుకున్నానని వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. అదే క్రమశిక్షణ, పట్టుదల ఈ విద్యార్థుల్లోనూ ఉందని, దానిని ఎప్పటికీ మరువొద్దని సూచించారు. ఆంధ్రులుగా మన కోరికలన్నీ ప్రధాని నరేంద్ర మోదీ తీరుస్తున్నారని మంత్రి లోకేశ్ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపారని, విశాఖకు రైల్వే జోన్ ఇచ్చారని, నిలిచిపోయిన అమరావతి పనులను పునఃప్రారంభించారని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి అవసరమైన సంస్థలను కేటాయించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అన్నా, విశాఖ అన్నా ప్రధాని మోదీకి చాలా ప్రేమ అని, ఏడాదిలో రెండోసారి ఆయన విశాఖకు వస్తున్నారని గుర్తుచేశారు. ఆయనకు కానుకగా ఈ రోజు విద్యార్థులు సాధించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును అందిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు.

ఈ విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల చూస్తుంటే తన కుమారుడు దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడని, ఈ లక్షణాలను దేవాన్ష్‌కు కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు.

# అసాంఘిక శక్తులను అణచివేస్తాం

- **మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

అమరావతి/ **జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో అప్రజాస్వామికంగా వ్యవహరించేవారిని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించబోమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అటువంటి వారిని ప్రజలు నిశితంగా గమనించాలని, అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్ సినిమా డైలాగులతో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పవన్ కల్యాణ్ గురువారం మీడియా ద్వారా స్పందించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను కట్టడి చేయకపోగా, వాటిని సమర్థించేలా మాట్లాడే వారి నేరపూరిత ఆలోచనలను ప్రజలు గమనించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమేనన్న విషయాన్ని ఎవరూ మరచిపోరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరూ సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. సినిమాల్లో చెప్పే డైలాగులు సినిమా హాళ్ల వరకే బాగుంటాయని, వాటిని నిజ జీవితంలో అమలుచేస్తామంటే ప్రజాస్వామ్యంలో కుదరదని ఆయన హితవు పలికారు. చట్టం, నియమ నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాల్సిందేనని నొక్కిచెప్పారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు మరింత జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించేలా ప్రవర్తించే అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని, అవసరమైతే రౌడీషీట్లు తెరిచి అలాంటి వారిని అదుపులోకి తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# వైజాగ్‌కు కాగ్నిజెంట్

అమరావతి/విశాఖపట్నం, **జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)** 8,000 మందికి ఉద్యోగాల కల్పనతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే కాగ్నిజెంట్ సంస్థకు ఎకరా 99 పైసలు చొప్పున 21.31 ఎకరాలను కేటాయించాలని ఎస్ఐపీబీ తీర్మానించిందని లోకేశ్ వెల్లడించారు. కాగ్నిజెంట్ తన కార్యకలాపాలను 2029 నుంచి వైజాగ్‌లో ప్రారంభిస్తుందని తెలిపారు. విశాఖ పర్యటనలో కూడా మంత్రి లోకేశ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎప్పటి నుంచో కాగ్నిజెంట్ విశాఖపట్నం వస్తామని చెబుతోందని, ఇప్పుడది సాకారమైందని అన్నారు. ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాల కల్పన లక్ష్యానికి చేరువయ్యేలా చేస్తున్న కృషి ఫలిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.1,370 కోట్ల పెట్టుబడులతో 12,000 మందికి ఉద్యోగాలు కల్పించేలా విశాఖలో కార్యాలయం స్థాపనకు టీసీఎస్ చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ కంపెనీకి కూడా ఎకరా 99 పైసలు చొప్పున దాదాపు 22 ఎకరాలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ కూడా విశాఖలో రూ.1,582 కోట్ల పెట్టుబడితో దశలవారీగా 8,000 మందికి ఉద్యోగాలు కల్పించేలా క్యాంపస్ ఏర్పాటుకు సంసిద్ధత తెలిపింది. ఈ సంస్థకు కూడా కాపులుప్పాడలో స్థలం కేటాయించాలని నిర్ణయించారు. వీఎంఆర్‌డీఏ ఇందుకు సానుకూలంగా స్పందించింది. విశాఖకు ఈ రెండు కంపెనీల రాకతోనే 20,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇన్ని వేలమంది ఉద్యోగులతో పాటు వారి కుటుంబాలు విశాఖకు తరలి వస్తే నగర విస్తరణ, ఆర్థిక కార్యకలాపాలు ఏ స్థాయిలో పెరుగుతాయో ఊహించుకోవచ్చని లోకేశ్ పేర్కొన్నారు. కంపెనీల రాకతో విశాఖ నగరం రూపురేఖలు మారిపోతాయని ఐటీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భౌగోళికంగా సముద్ర తీరాన ఉండటం, భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి రానుండటం.. ఐటీ కంపెనీల రాకతో ముంబై తరహా కాస్మోపాలిటన్ సిటీగా విశాఖ మారుతుందని అంటున్నారు.

### జగన్ పర్యటన సందర్భంగా మృతి చెందిన

## సింగయ్య కుటుంబానికి రూ. 10 లక్షల చెక్

(మొదటి పేజీ తరువాయి)

వెంగళాయపాలెం గ్రామానికి చెందిన సింగయ్య అనే కార్యకర్త ఈ ప్రమాదంలో మరణించారు. ఈ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో, వైసీపీ సీనియర్ నేతలు సింగయ్య కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు వెంగళాయపాలెంలోని సింగయ్య నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా, పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించిన రూ. 10 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును సింగయ్య భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ, “సింగయ్య వైసీపీ కార్యకర్త, జగన్ అభిమాని. జగన్ పర్యటనలో కారు ప్రమాదం కారణంగా ఆయన మరణించడం బాధాకరం. ఈ విషయం తెలిసిన వెంటనే జగన్ స్పందించి, సింగయ్య కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు.

# ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

న్యూఢిల్లీ,, **జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)** ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. ’ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం ’ఎక్స్’లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని, హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు.

## అమెరికా పర్యటన కంటే

# ఒడిశాకే ప్రాధాన్యత

- **ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా.. నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు**
- **ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ మొదటి ఏడాది పాలనను కొనియాడిన ప్రధాని**

న్యూఢిల్లీ,, **జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

అమెరికా పర్యటనకు రావాలంటూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని, ఒడిశా పర్యటనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఒడిశాలో పర్యటించిన ఆయన, జగన్నాథుని భూమికి రావడం తనకెంతో ముఖ్యమని పేర్కొన్నారు. అంతకుముందు బీహార్‌లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ, మధ్యాహ్నం ఒడిశా చేరుకుని రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొన్నారు.

జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేసి, వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారని, విందులో పాల్గొని చర్చించుకుందామని చెప్పారని అన్నారు. “జగన్నాథుని క్షేత్రానికి వచ్చేందుకు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని నేను వినమ్రంగా తిరస్కరించాను” అని మోదీ బహిరంగ సభలో వెల్లడించారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ తొలి ఏడాది పాలనను ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. “ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చింది. పూరీ జగన్నాథ ఆలయానికి చెందిన నాలుగు ద్వారాలను, రత్న భండార్‌ను తిరిగి తెరిపించింది” అని ఆయన అన్నారు.

# ఏపీఐఐసీ పేరుతో రైతుల దగ్గర తీసుకున్న భూముల్లో జరిగిన అవకతవగలపై సమగ్రమైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలి

**ఓర్వకల్లు జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**

ఓర్వకల్లు మండలంలో రైతుల దగ్గర నుండి పరిశ్రమ కొరకు స్వీకరించిన భూముల కు సరైన నష్టపరిహారం బాధ్యత రైతులకు అందకపోవడం వలన మీది వేముల గ్రామంలో పచ్చ జరగడానికి కారణమైంది పత్రికల్లో వార్తలు వస్తున్నాయి వాటిపై జిల్లా అధికారులతో సంపూర్ణమైన శ్రమ గ్రహమైన విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు ఈరోజు శుక్రవారం ఓర్వకల్లు లోని సంఘాలు కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న రైతు సంఘం మండల నాయకులు చంద్రబాబు నాయుడు మధుసూదన్ జేఐటియు మండల కార్యదర్శి శ్రీధర్ సిఐటియు నాయకులు సుధాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో పరిశ్రమ పేరుతో 30 వేల ఎకరాలు సేకరించారు సేకరించిన భూములకు



రైతులకు న్యాయమైన పరిహారం అందడం లేదు అంతేగాక నిజమైన లబ్ధిదారులకు పరిహారం ఇవ్వకుండా గ్రామ పెత్తనదారులకు రాజకీయ పలుకుబడి ఉన్న వారికి పరిహారం అందించారని ఆరోపణలు ఉన్నాయి భూముల పరిహారం లో జరిగిన అవకతవకల పై సంపూర్ణమైన విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు మారుమూల పల్లెల్లో కూడా ఎకరా 50 లక్షల రూపాయలు చేస్తుందని కానీ ఏపీఐఐసీ పేరుతో సేకరించిన భూములకు కనీసం 10 లక్షలు కూడా ఇవ్వలేదు అది కూడా నిజమైన భూము లు కోల్పోయిన వారికి ఇవ్వకుండా ఇతరులకు ఇచ్చారు ఇది చాలా అన్యాయమని వారు వాపోయారు మీదేముల తో పాటు కొమరోలు గ్రామంలో కూడా పేదల భూములు తీసుకొని వారికి పరిహారం ఇప్పటివరకు ఇవ్వలేదు కనీసం వారి భూములు ఆన్లైన్లో కూడా లేకుండా చేశారని వారు ధ్వజమెత్తారు గుట్టపాడు ఓర్వకల్లు కొంతలపాడు పూడిచెర్ల తదితర గ్రామాల్లో సేకరిస్తున్న భూములకు ఎకరా కనీసం 30 లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉంది జయరాజ్ స్టీల్ పరిశ్రమకు ముచ్చుమారి ఎత్తిపోతుల పథకం నుండి పైపులైను ద్వారా నీటిని తీసుకొచ్చి రిజర్వాయర్ నిర్మాణం చేస్తున్నారు దీనికి అవసరమైన భూములను రైతుల దగ్గర తీసుకున్నారు కానీ పనులు పూర్తి చేసినప్పటికీ పరిహారం ఇవ్వ లేదు ఇది న్యాయమేనా అని వారు ప్రశ్నించారు బాధితులకు సరైన నష్టపరిహారం అందించక అధికారులు చేసిన పొరపాటు తప్పిదాల వలన వారి స్వార్థ ప్రయోజనాల వల్ల అమాయకమైన రైతులు హత్యలు చేసుకునే వరకు పోతుందని వారు విమర్శించారు ఇప్పటికైనా ఓర్వకల్లు పరిశ్రమలకు ఏపీఐఐసీ పేరుతో తీసుకుంటున్న భూములపై జరుగుతున్న సంఘటనలపై సంపూర్ణమైన సమగ్రమైన విచారణ జరిపి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళనలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మహేష్ మాసం భాష బషీర్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**ఓర్వకల్లు జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**

బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బాలన్నకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 1 లక్ష 18 వేల రూపాయల చెక్కును పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎంతోమందికి వారి ఆరోగ్యానికి మెరుగుపరుచుకోవడం కోసం వారి కుటుంబాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడం కోసం తులపెట్టినంటి ఈ కార్యక్రమంలో ఎంతోమంది కుటుంబాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఈ ఫండ్ చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు

## ఎర్రగూడూరు గ్రామానికి కొత్త రేషన్ డీలర్లను నియమించాలి

### ఆర్డీవోకు డాక్టర్ బత్తుల సంజీవ రాయుడువినతి పత్రం



**పాములపాడు జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**

రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో గారికి పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామ పంచాయితీకి కొత్త రేషన్ డీలర్లను నియమించాలని కోరుతూ జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ గారితో వివరాలు తెలుపుతూ 2018 వ సంవత్సరంలో గ్రామంలో ఉన్న డీలర్లు సస్పెన్స్ కు గురయ్యారని ఏడు సంవత్సరముల నుండి పక్క గ్రామం నుండి డీలర్లు వచ్చి రేషన్ పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, కొత్త రేషన్ డీలర్లను నియమించాలని, ఈ పోస్టులకు స్థానికులైన నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తే మెరుగైన సేవలు ప్రజలకు అందే అవకాశం ఉందని జిల్లా అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగూడూరు, శాంతి నిలయం గ్రామస్తులు పాల్గొన్నారు.

## దళిత సర్పంచ్ ను అవమానించిన ఆదోని ఎమ్మెల్యే, టీడీపీ నాయకురాలు పై కేసు నమోదు చేయండి

**మంత్రాలయం జూన్ 21(రిపబ్లిక్ న్యూస్):-**



కోసిగి మండలం దళిత, ప్రజా నాయకులు కోసిగి పోలిస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఆదోని నియోజకవర్గం లో ధణపురం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో గ్రామ దళిత సర్పంచ్ ను కులం పేరుతో అవమానించిన ఆదోని ఎమ్మెల్యే పార్థిసారథి, టిడిపి రాష్ట్ర నాయకురాలు గుడిసె క్రిష్ణమ్మ వాళ్లిదరు పై యస్ సి, యస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేయాలి అని కోసిగి మండలం సబ్ ఇన్స్పెక్టర్ హనమంతురెడ్డి కి వినతిపత్రం అందజేసిన మానవ హక్కుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కోడి ఉరుకుందప్ప,కోసిగి మండలం యం ఆర్ పి యస్ మాజీ అధ్యక్షులు కోట్టల దేవన్న,కోసిగి యం పి టి సి సభ్యులు రాజు,దోడ్డి బెళగల్ మాల రామయ్య, సిపిఐ నాయకులు గోపాల్,ఓంకార స్వామి,ఎ ఐ యస్ ఎఫ్ నాయకులు చిన్న తదితరులు

## నీట్ లో ఆల్ ఇండియా 181 వ ర్యాంక్ సాధించిన సతీష్ చంద్ర

### పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అభినందనలు

**ఓర్వకల్లు జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**



హుసేనాపురం గ్రామానికి చెందిన జీకే వెంకటసుబ్బయ్య శిరోమణి గార్ల కుమారుడు గడే కారి కొండ సతీష్ చంద్ర రాయల్ నీట్ లో ఆల్ ఇండియా 181 ర్యాంకు సాధించడంతో పాణ్యం మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్పి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆ విద్యార్థికి శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సతీష్ చంద్ర ఆల్ ఇండియాలో 181 వర్యాంకును సాధించడం చాలా సంతోషమని అలాగే పాణ్యం నియోజకవర్గ ఓర్వకల్లు మండలానికి చెందిన విద్యార్థి కావడం చాలా గర్వంగా ఉంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాల దగ్గర మహిళా కానిస్టేబుల్ ని ఏర్పాటు చేయాలి

### ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా బాలికల కన్వీనర్ కె . సంయుక్త

**కర్నూలు ప్రతినిధి జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా బాలికల కమిటీ ఆధ్వర్యంలో అఖిలభారత మహాసభల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా బాలికల కన్వీనర్ కె .సంయుక్త మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల దగ్గర బాలికలకు రక్షణగా మహిళా కానిస్టేబుల్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభల్లో విద్యాలయాల్లో అమ్మాయిలకు రక్షణగా చట్టాలు తీసుకురావాలని చర్చిస్తామన్నారు. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనేది ఎస్.ఎఫ్.ఐ యొక్క నినాదం. సమాజంలో అందరూ సమానంగా బ్రతకాలి..సమానంగా ఎదగాలి అనే లక్ష్యంతో సమాజ మార్పు కొరకు ఎస్.ఎఫ్.ఐ కృషి చేస్తుంది. విద్యార్థులకు చదువుల్లో ఎదురయ్యే సమస్యలపై పోరాడుతూ పరిష్కరిస్తుంది. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నిర్మిత మౌతుంది . మాటను నిజం చేస్తూ. విద్యార్థులు చెడు మార్గంలో వెళ్ళనివ్వకుండా తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేసేందుకు విద్యార్థులను చైతన్యవంతులను చేస్తుంది ఎస్.ఎఫ్.ఐ. చదువుల్లోనూ, సాంస్కృతిక రంగాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ సామాజిక బాధ్యతతో అనేక సేవా కార్యక్రమాలను ఎస్.ఎఫ్.ఐ నిర్వహిస్తుంది.కర్నూలు జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికై విద్యార్థులందరం ఒక్కటవుదాం..మంచి మార్గంలో బాగా చదువుతూ ఆదర్శవంతమైన విద్యార్థులుగా నిలుద్దామన్నారు. బాలికల విభాగం కమిటీ సభ్యులు ఊర్మిళ , రజిని తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ చేశారు

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు యం.కె. శివ ప్రసాద్

**ఎమ్మిగనూరు:- ప్రతినిధి జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

ఎమ్మిగనూరు పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక అదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ ప్రసాద్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ పూర్తి రాజకీయ కక్షతో కూడుకున్న కుట్ర అని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు యం.కె. శివ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల మనస్సుల్లో విశ్వాసం కలిగిన నాయకుడిని, ఎటువంటి న్యాయపూర్వక ఆధారాలు లేకుండానే అరెస్ట్ చేయడం అన్యాయమని, ఇది స్వేచ్ఛా వ్యవస్థను అణిచివేసే కుట్రలో భాగమని తీవ్ర విమర్శలు చేశారు.చెవిరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు. ఆయన ఎప్పుడు దేశంలోనే ఉన్నారు.




ఎటువంటి పారిపోవాల్సిన అవసరం లేని పరిస్థితుల్లో, విదేశీ ప్రయాణానికి చెక్కింగ్ సమయంలోనే ఆయన్ని బెంగళూరులో అరెస్ట్ చేయడం చూస్తే, ఇది పూర్తిగా పథకప్రాయమైన చర్యగా స్పష్టమవుతోందని తెలిపారు. ఆయనపై దర్యాప్తులు నడుస్తున్నాయన్న పేరుతో రాజకీయ వ్యతిరేకతను ముందుకు తేవడం, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయాలన్న ఆలోచన తప్ప ఇంకేమీ కాదని వ్యాఖ్యానించారు.ఇది కేవలం ఒక నేతపై చేసిన అరెస్ట్ మాత్రమే కాదు. ప్రజాస్వామ్యంపై జరిగిన ఒక దాడి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ప్రత్యర్థులను ఎదుర్కొనలేని స్థితికి దిగజారిన అధికార పక్షం, ఇప్పుడు పోలీసు వ్యవస్థను చేతుల్లో పెట్టుకొని ప్రతిపక్షాలపై దాడులు చేస్తోందని ఆరోపించారు. అసత్య ఆరోపణలు, నిరాధార కేసులతో నాయకుల పరువు ప్రతిష్ఠలను కుట్రలో భాగంగానే చెవిరెడ్డి ఈ చర్యలు తీసుకున్నారని వివరించారు.ప్రజలతో నిబద్ధంగా పనిచేసిన నాయకుడిపై ఈ విధమైన చర్యలు తీసుకోవడం ప్రజలే తేల్చుకుంటారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ కుట్రలను సహించరని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు పార్టీ గట్టిగా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. వెంటనే ఈ అరెస్ట్ను ఉపసంహరించకపోతే, చట్టపరమైన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయండి ఏఐవైఎఫ్..

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 20)**









సీఎం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యం వీడినాడి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి అర్జీలు పంపించే కార్యక్రమం స్థానిక కలెక్టర్ కార్యాలయం దగ్గర ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు నగర కార్యదర్శి బిసన్న లు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు కూటమి నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు నన్ను గెలిపిస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇవ్వడమే కాకుండా యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉద్యోగాలు కల్పిస్తాం అలా కల్పించలేని పక్షంలో నిరుద్యోగ భృతి ప్రతినెలా ఇచ్చే విధంగా ప్రణాళికల సిద్ధం చేశామని చెప్పి తీరా అధికారం చేపట్టి సంవత్సరం దాటిన ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ మినహాయించి ఎలాంటి ఉద్యోగాలు కల్పించలేదని వారి విమర్శించారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం యువత పట్ల నిర్లక్ష్యం విడనాడి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల ఒక సంవత్సరంలో కనీసం నాలుగు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని అలా చేయకుండా మాటలతో కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని కావున ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వా నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల అర్జీలను సమీకరించి ముఖ్యమంత్రి కి రాష్ట్ర గవర్నర్ కి పంపించాలని రాష్ట్ర సమితి పిలుపునివ్వడం జరిగిందని అందులో భాగంగానే జిల్లావ్యాప్తంగా నిరుద్యోగుల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని వారు తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కనీసం నిరుద్యోగ భృతి అయిన అమలు చేస్తే మీ ప్రభుత్వం మీద ఎన్నో ఆశలు పెట్టుకొని కుటుంబాలకు దూరంగా నోటిఫికేషన్లు వస్తాయని ఎన్నో ఆశలతో కోచింగ్ సెంటర్ లలో ఇరుకు ఇరుకు గదులలో ఒక పూట తింటూ మరొక పూట పస్తులు ఉంటూ ఉద్యోగుల కోసం ఎదురు చూస్తున్న వారికి నోటిఫికేషన్లు ఇవ్వాలని, అలా కాని పక్షంలో ఉద్యోగ భృతి అయిన యుద్ధ ప్రతిపాదికన అమలు చేయాలని నిరుద్యోగ భృతి అమలు చేసినట్లయితే నిరుద్యోగులకి కనీసం కోచింగ్ సెంటర్ల ఫీజు, రూమ్ అదే కట్టుకోవడానికి, మీరిచ్చే నోటిఫికేషన్లకు అప్లికేషన్ కొనుక్కోవడానికి అవకాశం ఉంటుందని అవునా యుద్ధ ప్రతిపాదిక నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను సమీకరించి రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు శ్రీకాంత్, చంటి , అఖిలు, రవి, హుస్సేన్ నాగేశ్వరరావు , నాగార్జున తదితరులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాపూర్ భాషా, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, టి రామాంజనేయులు ఏపీ మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ భారతీ లు పాల్గొని మద్దతు తెలియజేశారు

# జల్సారాయుళ్లు -అప్పుల ఊబిలో దొంగతనాలు

## పట్టపగలు తాళాలు వేసిన ఇల్లే టార్గెట్ -ఇద్దరిని అరెస్టు చేసిన రూరల్ పోలీసులు

**అనంతపురం క్రైమ్ జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రూరల్ ఎస్ డి పి ఓ టి.వెంకటేషులు పర్యవేక్షణలో, రూరల్ సి ఐ ఎన్.శేఖర్ కి రాబడిన సమాచారము మేరకు వారి సిబ్బందితో కలసి నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి దాదాపు రూ. 09 లక్షలు విలువచేసే బంగారు నగలు స్వాధీనం చేసుకొని ఇద్దరినీ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. పగటిపూట ఇంటికి తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడించారు. జల్సాల కు వెళ్ళి అప్పులపాలై దొంగలుగా అవతారమెత్తి పోలీసులకు చిక్కిన వైనం నగరంలో చోటు చేసుకుంది. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సి.ఐ. ఎన్.శేఖర్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి. అరెస్టు వివరాలను వెల్లడించారు.

**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు :**
చిన్న బాబు, (28) వై ఎస్ ఆర్, పాపంపేట, అనంతపురము రూరల్ మండలం, అరికిచెర్ల రామ్ మోహన్ (42 ) దోసలకుడి గ్రామం, గుంతకల్లు మండలం,

**నిందితుల నుండి స్వాదీనం చేసుకున్న సొత్తు వివరాలు:**
చిన్న నల్లపూసల దండ సుమారు 10 గ్రాములు, పెద్ద నల్లపూసల దండ, 25 గ్రాములు, చిన్న పిల్లల బంగారు బ్రాస్ లేట్ 5 గ్రాములు,నాలుగు చిన్న పిల్లల బంగారు



గాజులు సుమారు 40 గ్రాములు, బంగారు జుంకి కమ్మల సెట్ సుమారు 9 గ్రాముల బంగారం ఉందన్నారు. అనంతరం అరెస్టయిన ఇద్దరిలో చిన్న బాబు తండ్రి చనిపోవడంతో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చిన్నప్పటి నుండే వ్యసనాలు, జల్సాలకు బాటుపడ్డాడన్నారు. దీంతో ఎలాగైనా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని దొంగతనాలకు అలవాటుపడ్డాడనీ. ఈ క్రమంలోనే 2024 సంవత్సరంలో మోటారు సైకిళ్ళు, చిల్లర దొంగతనములు ఏటీఎం సెంటర్ల లో చొరబడి వాటిని పగుల గొట్టి అందులో వున్న డబ్బులు దొంగతనము చేసిన కేసులలో నిందితుడిగా వున్నాడన్నారు. జైలు లో వున్న సమయంలో మర్డర్ కేసులో ముద్దాయిగా వున్న రామ్ మోహన్ జైలులో పరిచయం కావడం తో జైలు నుండి బయటకు వచ్చిన తరువాత వారి జల్సాలకు డబ్బు అవసరమై చేసిన



అప్పులు తీర్చడానికి ఓ వి ఆర్ కాలనీ లో వున్న రిటైర్డ్ టీచర్ ఆంజినేయులు ఇంటిలో ఎవరూ లేని సమయంలో పట్టపగలు దొంగతనం చేశారన్నారు.

**అరెస్టు ఇలా :** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు, రూరల్ ఎస్ డి పి ఓ టి.వెంకటేషులు పర్యవేక్షణలో, రూరల్ సి ఐ ఎన్.శేఖర్ కి రాబడిన సమాచారము మేరకు వారి సిబ్బందితో కలసి కళ్యాణదుర్గం - అనంతపురము రోడ్, సెయింట్ ఆన్స్ స్కూల్ దగ్గర ఇద్దరు నిందితులను అరెస్టు చేశారన్నారు

**అనంతపురము రూరల్ పోలీసులకు ప్రశంస:**
రూరల్ మండలంలో పట్టపగలు దొంగతనం చేసిన ఇద్దరు నిందితులను చాకచక్యంగా పట్టుకుని హౌస్ బ్రేకింగ్ కేసును ఛేదించిన రూరల్ సి.ఐ ఎన్.శేఖర్, వారి బృందాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ.పి.ఎస్ అభినందించారు.

# హుస్సేన్ మరణం పార్టీకి తీరనిలోటు

### మంచి నాయకుడిని వైసీపీ కోల్పోయింది

### కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంత అండగా ఉంటామని భరోసా





**అనంతపురం అర్బన్ జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**
రాజీవ్ కాలనీ మాజీ సర్పంచ్ హుస్సేన్ మరణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వ్యక్తిగత పని నిమిత్తం విజయవాడకు వెళ్లిన హుస్సేన్ గురువారం తెల్లవారుజామున తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం రాజీవ్‌కాలనీలో పార్థివదేహానికి అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. హుస్సేన్ సతీమణి, రాజీవ్‌కాలనీ సర్పంచ్ ఆశాబీతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపారు. మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు అండగా నిలుస్తూ హుస్సేన్ సాగించిన రాజకీయ ప్రస్థానాన్ని అనంత గుర్తు చేసుకున్నారు. వామపక్ష భావజాలంతో ప్రజలకు మంచి చేయాలని ఎల్లవేళలా పరితపించే నాయకుడు హుస్సేన్ అని తెలిపారు. రెండు సార్లు సర్పంచ్‌గా పని చేసి అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో రాజీవ్ కాలనీ అభివృద్ధి కోసం హుస్సేన్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఆయన మరణం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, హుస్సేన్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# యోగ సాధన ద్వారా మానసిక ప్రశాంతత

### రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు




**కర్నూలు ప్రతినిధి జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)** రోజు ఎన్ని పనులు ఉన్నా కొంత సమయం యోగా సాధనకు కేటాయించడం ద్వారా మానసిక ప్రశాంతత ఏర్పడి, మనిషి దైనందిన జీవితంలో మార్పు వస్తుందని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజలకు యోగా సాధన వల్ల ఉపయోగాలు,యోగ సాధన చేయడం ద్వారా మనిషి శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో తెలియజేసేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని తెలియజేశారు. యోగ భారతదేశంలోనే పుట్టిందని ప్రపంచానికి ప్రధాని మోడీ తెలియచెప్పారన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలకు కూడా యోగా అంటే ఏంటో తెలియాలనే ఉద్దేశంతోనే మే 21నుండి జూన్ 21 వరకు దాదాపు నెల రోజులుగా అన్ని ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వం యోగ సాధన చేయిస్తుందన్నారు. నేడు జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాస్, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి,కె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్‌డాక్టర్ ప్రసాద్ రెడ్డి డాక్టర్ జి రంగారెడ్డి, డాక్టర్ హేమంత్, డాక్టర్ సత్యనారాయణ, క్లస్టర్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ డాక్టర్ నాగరాజ్ శెట్టి, కంట్రోలర్ డాక్టర్ బాల సుబ్రహ్మణ్యం, క్లస్టర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్, అధ్యాపకులు, బోధినేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామసముద్రం జడ్పీ హైస్కూల్లో యోగాసనాలు







**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 20**
రామసముద్రం మండలంలోని జడ్పీ హైస్కూల్లో పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ ఆసనాలు కార్యక్రమంలో వీఆర్వో, సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది, మహిళ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.మానసిక శారీరక శ్రేయస్సును పెంపొందించేది యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. మానసిక ఆరోగ్యం, నైతిక అభివృద్ధి, శారీరక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా శరీరంలో మలినాలను వ్యర్థాలను తగ్గించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందన్నారు. అలాగే శనివారం ఉదయం జరగబోవు యోగ కార్యక్రమం మండలంలోని కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో మట్లవారిపల్లి, చెంబకూరు, కేసి పల్లి హైస్కూల్లో, జూనియర్ కాలేజ్ లలో ఏర్పాట్లు చేసి అందరూ పాల్గొనాలని అధికారులు తెలియజేశారు.

# గ్రామస్తుల దాడి కేసులో మరో ఇద్దరు అరెస్ట్

**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్) జూన్ 20 :**
ఓ మహిళ అక్రమ సంబంధం విషయంలో రామసముద్రం మండలం శ్రీరాములపల్లి, ఎర్రబోయినపల్లి గ్రామాల మధ్య గొడవ జరిగింది. అప్పట్లో కొందరు దాడి చేసుకున్నారు. శ్రీరాములుపల్లికి చెందిన పలువురిపై కేసు నమోదు కాక ఆరుగురిని రిమాండ్ కు తరలించారు. ఇదే కేసులో మరో ఇద్దరు కోలగిరి వెంకటప్ప, వెంకటరమణను శుక్రవారం అరెస్టు చేశారు. మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ రమేశ్ బాబు తెలపారు.



# కవుల కవితాగానంతో విన్సెంట్ ఫెర్రర్ కి ఘన నివాళి

### తెలుగు వెలుగు సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి

**అనంతపురం ప్రతినిధి జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్) :**
విన్సెంట్ ఫెర్రర్ సేవలు,దాతృత్వం గురించి వర్ధంతి సభలో కవులు తమ గాత్రంతో కవితలు, పద్యాలు గానం చేస్తూ ఘన నివాళులర్పించారు. తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ లో విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి కార్యక్రమాన్ని కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పామి రెడ్డి. దామోదరరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. తెలుగు వెలుగు సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి ,ముఖ్య అతిథులు జనప్రియ కవి ఏలూరి.యంగన్న , డిస్కవరీ ఛానల్ అధినేత ఎ.జీ. అనిల్ కుమార్ ,ఆశ్రయ అనాథాశ్రమం నిర్వాహకులు ఎర్రగుంట. కృష్ణారెడ్డి , ఉమర్ అలీషా సాహిత్య సమితి జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజుద్దీన్ , స్వచ్ఛంద సంస్థల సమన్వయకర్త సత్య నిర్ధారణ తో పాటు పలువురు కవులు, సామాజిక కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**విద్యా, వైద్య రంగాలకు ఎనలేని కృషి**
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అత్యల్ప వర్షపాతం కలిగి ,నిత్యము కరువులతో తల్లడిల్లుతున్న జిల్లా ప్రజలకు విన్సెంట్ ఫెర్రర్ ఆపద్బాంధవుడన్నారు.ఆయన చూపించిన మార్గంలో రాజకీయాలకు,కులమతాలకు అతీతంగా వ్యవసాయ అభివృద్ధితో పాటు విద్యా, వైద్య రంగాలకు ఎనలేని కృషి చేసిన మహానుభావుడతడని వారు కొనియాడారు.



సభలో ప్రథమ బహుమతి పొందిన సౌరపు.గోవిందరాజులు గారిని సత్కరిస్తున్న సాహితీ పెద్దలు.

**కవిత పోటీ విజేతలకు సత్కారాలు**
విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా ఆర్డిటి సేవలు అభాగ్యులకు వరాలు అనే అంశంపై తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ నిర్వాహకులు టివి రెడ్డి కవితా పోటీలు నిర్వహించారు..తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక తమిళనాడు పుదుచ్చేరి మహారాష్ట్ర నుండి 131 కవితలు పోటీకి రావడం జరిగిందన్నారు అందులో ప్రథమ బహుమతికి సౌరపు. గోవిందరాజులు,తృతీయ



ప్రముఖ జనప్రియ కవి, న్యాయనిర్ణేత ఏలూరి.యంగన్న గారిని సత్కరిస్తున్న సాహితీ పెద్దలు.

బహుమతికి పీజీ వెంకటేష్, రెండు ప్రత్యేక బహుమతులు ఎంసీ గంగాధర్ హిందూపురం, పెండేకంటి పార్థసారథి, డా.అంకె.రామలింగయ్య, సాయికుమార్ ,సత్య నిర్ధారణ. అనంతపురం జిల్లా వాసులుగా ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాతో సత్కరించి జ్ఞాపక, నగదు బహుమతిని అందించి సత్కరించారన్నారు.అనంతరం సంస్థ తరఫున అతిథులకు గౌరవ సత్కారం అందించారు. వర్ధంతి ససభలో రియాజ్ పద్యగానం అతిరథులను, కవులు కళాకారులను ఎంతగానో అలరించింది.
ఈ కార్యక్రమంలో కవులు, ద్విభాషా కవి జూటూరు షరీఫ్,సౌరపు.గోవిందరాజులు,డా.అంకె. రామలింగయ్య, ఉమర్ అలీషా సాహిత్య సమితి జిల్లా అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్, శ్రీనివాసులు, సురేష్ , మస్తానయ్య , బాలకృష్ణ ,భీమ్ సేన్ రావు , విజయభాస్కరరెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ కు సిటీ స్కానింగ్ మిషన్ డొనేషన్

### దాతలను అభినందించిన సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు





**కర్నూలు ప్రతినిధి జూన్ 20(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అధునాతనమైన సీమెన్స్ కంపెనీకి సంబంధించిన సిటీ స్కానింగ్ మిషన్ ను పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో డొనేషన్ చేశారని ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారు మరియు హెచ్ఎల్ఎల్? లైఫ్ కేర్ లిమిటెడ్ వారి సమక్షంలో మిషన్ ను రాష్ట్ర ప్రభుత్వాసుపత్రికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు సిటి %-% సిటీ స్కానింగ్ మిషను రేడియాలజీ విభాగానికి అందజేస్తూ వారికి ఉత్తర్వులు జారీ చేశారు. ఆసుపత్రిలో %-% సిటీ స్కానింగ్ మిషన్ త్వరలో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి తోడ్పడుతుందని అన్నారు. అనంతరం డాక్టర్ రాధారాణి మాట్లాడుతూ రేడియాలజీ విభాగానికి అధునాతనమైన యంత్రాలు మరియు సహాయ సహకారాలు అందిస్తున్న ఆసుపత్రి సూపరిండెంట్ గకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రేడియాలజీ హెచ్ ఓ డి డా. రాధా రాణి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ నాగరాజు, సీమెన్స్ కంపెనీ ప్రాజెక్టు మేనేజర్, రవి వర్మ, సేల్స్ మేనేజర్, దీప్తి, హెచ్?ఎల్?ఎల్? లైఫ్ కేర్ లిమిటెడ్ డిప్యూటీ బయో మెడికల్ మేనేజర్, మీనా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో యోగాంధ్ర

**కర్నూలు ప్రతినిధి జూన్ 20(రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక ఏపీఎస్పీడీసీఎల్ విద్యుత్ భవనము కర్నూలు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయ ఆవరణములో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కు సన్నద్ధంలో భాగముగా ప్రముఖ యోగా గురువు .పెరుమాళ్ళ సత్తయ్య ఆధ్వర్యంలో కర్నూలు విద్యుత్ ఉద్యోగులందరితో యోగ అభ్యసనము చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం ఉమాపతి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆలోచన మేరకు యావత్ భారతదేశం అలాగే ప్రపంచం మొత్తము ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతున్నది ఈ సంవత్సరము 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం లో భాగంగా నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగానెలగా లియోగాంధ్రలి కార్యక్రమము చేపట్టినారు అని తెలిపారు. యోగా యొక్క విశేషములను తెలుపుతూ యోగా కేవలం శారీరక వ్యాయామం కంటే ఎక్కువ అని అలాగే క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శరీరము, మనసు మరియు ఆత్మకు గొప్ప ప్రయోజనాలు లభిస్తాయని తెలియజేశారు. యోగా వల్ల వ్యక్తిగత జీవితము ఆరోగ్యముతో మరియు ప్రశాంతతో జీవనశైలి మెరుగుపరడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.






అందరూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని కార్యక్రమంలో జయప్రదం చేయవలసిందిగా తెలిపియున్నారు. కార్యక్రమంలో పి ఓబులేసు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ మహేశ్వర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్, బి.లత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంఆర్టి, . టీ శేషాద్రి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కర్నూల్ టౌన్ డివిజన్ మరియు ఉద్యోగస్తులందరూ పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా తన వృత్తిని కొనసాగిస్తూ.

# ఏపీ లా సెట్ ఫలితాలలో 14,500 ర్యాంకు సాధించిన కృష్ణ.

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 20, (రిపబ్లిక్ న్యూస్)**



కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం శ్రీరాంపురం గ్రామంలో నివసిస్తున్న. గత పది సంవత్సరాలుగా. పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ. మధ్య తరగతిలో జన్మించిన ఆయన మధ్య తరగతిలో జన్మించిన ఆయన చిన్ననాటి నుండి చుట్టుపక్కల ప్రజల కష్టాలను. చూస్తూ ఉండలేక. ప్రజలకి ఏదో చేయాలన్న మక్కువతో తను మనసు ఎప్పుడు. తపించిపోయుతూ ఉండేదంట. ఇంటర్మీడియట్ చదువుకుంటూనే. ఇంటి కష్టాలు తీర్చడం కోసం. మోటర్ ఫీడ్ రంగంలో డ్రైవర్ గా. అలాగే. ఆయనకు చిన్ననాటి నుండి డాన్స్. అంటే ఎంతో మక్కువ. ఆ మక్కువను కూడా దూరం చేయకూడదని ఉద్దేశంతో. ప్రభుత్వ పాఠశాలలో. పిల్లలకు. కల్చరల్ ఆక్టివిటీస్. కార్యక్రమాల్లో. అలాగే గ్రామాల్లో జరిగే. డాన్స్ నేర్పే కళాకారుడుగా. మన జీవితాన్ని కొనసాగిస్తూ. ఇంకా ఏదో ప్రజలకు చేయాలి అని తపన ఎప్పుడు. తన గుండెల్లో రగులుతూనే ఉండేదంట. అలా జీవనం కొనసాగిస్తూ. డిగ్రీ పూర్తయిన తర్వాత. ఎంతటి. అవినీతి జరిగిన అన్యాయం జరిగిన. నిలదీసి ప్రశ్నించే ఒక హక్కు ఒక్క జర్నలిసానికే ఉంది అని తెలుసుకునే. ఆయన తన పునాదిని బలంగా ఉండాలని ఉద్దేశంతో పదో తరగతిలోని ఎంతోమంది పాత్రికేయులుగా సాగుతున్నప్పటికీ. ఆ వృత్తి ఇది నిర్వహణలో. వేలెత్తి చూపకూడదు అని ఉద్దేశంతో. పునాది గట్టిగా ఉండాలి అనుకుని. పాత్రికే వృత్తికి సరిపడగా. ఎంఏ జర్నలిజం. పూర్తి చేసుకుని. గత పది సంవత్సరాలుగా. దసరా కష్టాలు. అక్షరాలుగా మలుచుకుని. అడుగులు వేస్తూ విధులను నిర్వహిస్తున్న ఆయన. తను నడుస్తున్న బాటలో. తల వంచే రీతిగా ఉండకూడదని ఉద్దేశంతో. రాజ్యాంగంలో రసించిన. ప్రతి సెక్షను తనకు తెలియాలని ఉద్దేశంతో. వకీల్ సాబ్ కావాలనే ఉద్దేశంతోఏపీ లా కమిషన్ పరీక్షా ఫలితాలలో. 14,500 ర్యాంకు సంపాదించుకున్నారు ఆయన

## గురుధాం లో రమణ గురువు నిర్వహించిన రేవతి నక్షత్ర హోమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు).





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచమంతా అలుముకున్న తీవ్ర ఆందోళనకర పరిస్థితుల నుండి రక్షణ కోసం జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలో శివశ్రీ రమణ గురువు దంపతుల ఆధ్వర్యంలో ఈరోజు గురుధా%శీ% ధర్మక్షేత్రంలో సద్గురు శివానందమూర్తి భగవానుల వారి జన్మ నక్షత్రమైన రేవతి నక్షత్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దంపతులు మరియు నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు) పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పరమాత్మ అనుగ్రహం ప్రజలకు లభించాలని, సమాజ శ్రేయస్సు కోసం ఈ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ సత్యనారాయణ పురం బ్రహ్మయ్య పంతులు వీధిలోని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కేంద్ర కార్యాలయం నందు ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు టిడిపి 33వ డివిజన్ ఇంచార్జ్ గార్లపాటి విజయకుమార్ నేతృత్వంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆనంద్ సూర్య మాట్లాడుతూ విశ్వవిఖ్యాత అవతార పురుషుడు నందమూరి తారక రామారావు తనయగా, ప్రపంచమంతా విజినరీ లీడర్ గా కొనియాడుతున్న మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి గా,మూడవ తరం మన యువ నవ నాయకులు లోకేష్ బాబు తల్లిగా వారి ప్రస్థానం అనిర్వచనం. అంతేకాకుండా అనేక సేవా కార్యక్రమాలు ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్గా మరియు హెరిటేజ్ సంస్థను అభివృద్ధి పథంలో నడిపించడం వంటి కార్యక్రమాలు నిర్వహించిన మూర్తి భావించిన స్త్రీ మూర్తి కి రాష్ట్ర బ్రాహ్మణ్యం తరపున మరియు టిడిపి తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కోర్ కమిటీ సభ్యుడు ప్రకాష్ నందిరాజు, మహిళా కార్యదర్శి మంచికంటి ధనలక్ష్మి, సోషల్ మీడియా చీఫ్ కోఆర్డినేటర్ కాశీనాధుని సుధాకర్, నాలం కోటేశ్వరరావు, కృష్ణ ప్రసాద్, నిర్మల చౌదరి, రామలక్ష్మి, విజయలక్ష్మి, వసంత లక్ష్మి, నాగయ్య, మహేష్, సుబ్బారావు, కలర్స్ రామకృష్ణ, భాగ్యలక్ష్మి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నందిగామలో బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో**

ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన సందర్భంగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కోర్ కమిటీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యులు ప్రకాష్ నందిరాజు టిడిపి క్రియాశీల సభ్యురాలు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర మహిళా కార్యదర్శి నందిరాజు కల్పన నందిగామ పాత బస్టాండ్ లోని వరసిద్ధి వినాయక స్వామి వారి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి కార్యాలయంలో మాట్లాడుతూ భువనేశ్వరి కి లభించిన అదృష్టం అరుదుగా ఉంటుందని ఎందుకంటే విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు తనయగా, విజినరీ లీడర్ గా ప్రపంచమంతా కొనియాడుతున్న మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి గా మూడవ తరం మన యువ నాయకులు లోకేష్ బాబు తల్లిగా వారి ప్రస్థానం అంతేకాకుండా అనేక సేవా కార్యక్రమాలు ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్గా మరియు హెరిటేజ్ సంస్థను అభివృద్ధి పథంలో నడిపించడం, ఇటువంటి మాతృమూర్తి కి రాష్ట్ర బ్రాహ్మణ్యం తరపున మరియు టిడిపి తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లి,జ్యోతి, కరుణ, లక్ష్మీనారాయణ, శర్మ, మేఘన తదితరులు పాల్గొన్నారు

## యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు రేపు జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఏర్పాట్లను పరిశీలించారు . కార్యక్రమం జరగబోయే స్థలాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించి, పాల్గొనబోయే విద్యార్థులు, అధికారులు, ప్రజల సౌకర్యాలను పరిగణనలోకి తీసుకుని డ్రింకింగ్ వాటర్, ఆరోగ్య బృందం, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య గారు మాట్లాడుతూ "యోగా మన శరీరానికి, మనస్సుకు ప్రశాంతతను అందించే గొప్ప సంప్రదాయం. యువత ఈ విధమైన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఈ యోగా దినోత్సవం విజయవంతం కావాలని మనం కృషి చేయాలి. అధికారులు, స్థానిక నేతలు మరియు యోగా గురువు లతో కలిసి ఏర్పాట్లను తుది రూపు ఇచ్చారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ టీ.వీ కృష్ణారావు, %ఐజ% చైర్మన్ ఏలూరి గోపాలరావు, తాళ్లూరు ఎంపీటీసీ బొల్లా వెంకటేశ్వరరావు, షేక్ షరీఫ్, చెన్న బాలకృష్ణ,కట్టా నవీన్ మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలు వేరు అభివృద్ధి వేరు

## పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

**గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆర్థిక వ్యవస్థ అట్టడుగుకు వెళ్ళిపోయింది.**

**పల్లె పండుగ తో ప్రతి పల్లెలో పండుగ వాతావరణం నెలకొంది.**

**ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**







**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు ప్రతినిధి, జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు మండలం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కాంద్రపాడు గ్రామంలో 13 లక్షల రూపాయల సిసి రోడ్లకు బ్రహ్మబోట్లవారిపాలెం గ్రామంలో 5 లక్షల రూపాయల సిసి రోడ్లకు లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు మరియు కూటమినేతలతో కలిసి సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. అభివృద్ధిని చేస్తున్నాం సంక్షేమం ఇస్తున్నాం గత పాలకుల పనితీరు నేటి కూటమి పాలకుల పని విధానాన్ని చూడండి. జగన్మోహన్ రెడ్డి వెయ్యి రూపాయల పెన్షన్ పెంపుదల చేయడానికి ఐదేళ్లు పట్టింది. అధికారంలోకి వస్తూనే మొట్టమొదటిగా వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. మహిళా మణులకు సంవత్సరానికి ఉచితముగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేశాము. రేపు మా పో రైతు భరోసా కూడా ఇస్తున్నాం. అమ్మఒడి అంటూ జగన్మోహన్ రెడ్డి తల్లులందరినీ మోసం చేశాడు అధికారంలోకి రాకముందు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అన్నాడు. అధికారంలోకి వచ్చి ఒక్క బిడ్డకు మాత్రమే అంటూ మాట మార్చి తన దొంగ వైఖరిని చాటుకున్నాడు. తల్లికి వందనంతో రాష్ట్రవ్యాప్తంగా మాతృమూర్తులు సంతోషంగా ఉన్నారు. మన కాంద్రపాడు గ్రామంలో అభివృద్ధినీ జరగనివ్వకుండా అడ్డుపడాలని వైసిపి నేతలు చేస్తున్న కుట్రపూరిత రాజకీయాలను లెక్కచేయకుండా ఈరోజు 18 లక్షల రూపాయల సీసీ రోడ్లకు ఒక పండుగ వాతావరణం లో గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేయటం సంతోషం కలిగించింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అప్పుల ఊబిలో ఉన్న ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమం రెండు కళ్ళులా పని చేసుకుంటూ పోతున్నాం. గత ఐదేళ్లలో గ్రామంలో ఏమి అభివృద్ధి జరిగిందో మీరే చెప్పాలి. తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాలకు నగదు జమ కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. భారతీయ జనతా పార్టీ 11 ఏళ్ల సుపరిపాలన పూర్తి కావడంతో బిజెపి నేతలతో కలిసి కరపత్రాన్ని తంగిరాల సౌమ్య ఆవిష్కరించారు. గ్రామంలో జిల్లా పరిషత్ గవర్నమెంట్ హై స్కూల్ లో చదువుకొని పదవ తరగతిలో 500 కు పైగా మార్కులు సాధించిన మామిడి సాయి, మామిడి రమ్య, గుగులోతు ప్రియాంకలను కూటమి నేతలతో కలిసి తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా అభినందించారు.

## మంచికి మారుపేరు మానవత్వానికి ప్రతిబింబం మా భువనమ్మ.

### - ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్):** ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ గా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతూ వారికి అండగా ఉంటున్న నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా నందిగామ పట్టణ కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలతో కలిసి కేకును కట్ చేసి భువనమ్మకు శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. ఒక మహానుభావుని కూతురు, మరొక మహా నాయకుని భార్య, మా భవిష్యత్తు నాయకుని కన్నతల్లి, మా కార్యకర్తలకు బంగారు తల్లి నారా భువనేశ్వరి, ఆదర్శ గృహిణిగా కుటుంబాన్ని నడిపిస్తూ, పారిశ్రామికవేత్తగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ, సామాజిక బాధ్యతతో ప్రజలకు సేవనందిస్తూ సాగుతున్న నారా భువనేశ్వరి ఎంతో మందికి ఆదర్శం. ఆ భగవంతుని ఆశీస్సులతో వారు నిండు నూరేళ్ల ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## DSP మారుతిరావు తల్లి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన ఉదయభాను





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ జ్యోతి కన్వెన్షన్ సెంటర్ లో DSP మారుతిరావు తల్లి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా DCMS చైర్మన్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ విజయవాడ నాయకులు గాదిరెడ్డి అమ్ములు, రామాయణపు కోటి, కమ్మిలి రంగా, వివిధ రంగాలలో పని చేస్తున్న ప్రముఖులు పాల్గొన్నారు



## కృష్ణ , ఎన్టీఆర్ జిల్లాలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
కృష్ణ మరియు ఎన్టీఆర్ జిల్లా లోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు బాలురకు కృష్ణరావు పాలెం, బాలికలకు కుంటముక్కలలో రాత పరీక్ష తేదీ 25.06.2025 నిర్వహించడం జరుగుతుంది. 5వ తరగతి నందు పరీక్ష రాసిన విద్యార్థులు కు బాలికలకు కుంటముక్కలలో 22.06.2025 మరియు బాలురకు కృష్ణరావు పాలెం నందు 23.06.2025 స్పాట్ అడ్మిషన్ నిర్వహించడం జరుగుతుంది ఇంటర్మీడియట్ నందు పరీక్ష రాసిన విద్యార్థులు కు బాలికలకు కుంటముక్కల లో 26.06.2025 బాలురకు కృష్ణరావు పాలెం నందు 27.06.2025 స్పాట్ అడ్మిషన్ నిర్వహించడం జరుగుతుంది స్పాట్ అడ్మిషన్ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే గమనించగలరు. ఈ అవకాశాన్ని సద్వినియోగ%శీ% చేసుకోగలరు. అని జిల్లా సమన్వయ అధికారి ఏ. మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేసారు

## వైసీపీ ఎస్టీ విభాగాన్ని బలోపేతం చేయండి

### సాకే మహేష్‌కు జిల్లా అధ్యక్షుడు అనంత సూచన





**అనంతపురం, జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )** వైఎస్ఆర్ సీపీ ఎస్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నాయకులకు సూచించారు. ఎస్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన సాకే మహేష్ శుక్రవారం సాయంత్రం అనంతను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు అనంత ఇంటి వద్దకు చేరుకుని సంబరాలు చేసుకున్నారు. బాణాసంచ కాలుస్తూ జై జగన్.. జై అనంత అంటూ నినాదాలు చేశారు. గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థ్యవంతంగా నిర్వర్తించాలని సాకే మహేష్‌కు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత, గిరిజనులపై దాడులు అధికం అయ్యాయన్నారు. ఇటీవల అనంతపురంలో గిరిజన విద్యార్థిని హత్యకు గురైన విషయాన్ని ప్రస్తావించారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైసీపీ ఎస్టీ సెల్ తరఫున పోరాటం చేయాలన్నారు. ఏడాది వ్యవధిలోనే ప్రభుత్వం తీవ్రమైన ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని తెలిపారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకెళ్లాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పదవులు అందుకున్న వారంతా సమన్వయంగా పని చేయాలని, మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, ఎస్టీ సెల్ నగర ఉపాధ్యక్షుడు సాకే రాజు, వైసీపీ నాయకులు సాకే కొత్తరాయుడు, సాకే గంగయ్య, రసూల్, అఫ్రిది, సాకే మల్లి, గుజ్జల అనిల్, రమేష్, చాందు, నూర్, శశి, జయ, సాకే రవి, కృష్ణ, సాకే రమణ, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాసదత్త, మైను, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భువనేశ్వరి,మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు

### రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి







**అనంతపురం అర్బన్, జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**
స్వర్గీయ నందమూరి తారకరామారావు కూతురుగా, ముఖ్యమంత్రి భార్యగా, కార్యదక్షుడైన యువ నాయకుడి తల్లిగా నారా భువనేశ్వరికి దక్కిన గౌరవం బహుశా మరే మహిళకు దక్కదని ఆంధ్రప్రదేశ్ తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఈ వేడుకల్ని నిర్వహించారన్నారు కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

**క్రమ శిక్షణ కల్గిన నాయకున్ని అందించిన తల్లి**

ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఓర్పు, సహనమే కాకుండా క్రమశిక్షణకు మారు పేరు భువనేశ్వరి అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం రాజకీయాలు, ప్రజాసేవలో ఉంటే.. ఒక భార్యగా ఎంతో ఓర్పు, సహనంతో వెంట నడిచారన్నారు. ఆయన జైలుకు వెళ్లిన సమయంలో బాధను గుండెల్లో దాచుకుని ప్రజల మధ్యకు వచ్చారన్నారు. రాష్ట్రానికి ఒ?క క్రమ శిక్షణ కల్గిన నాయకున్ని అందించిన తల్లి నారా భువనేశ్వరి అన్నారు. మరోవైపు బీసీ సామాజిక వర్గం నుంచి వచ్చిన మంత్రి కొల్లు రవీంద్ర అంచలంచెలుగా ఎదుగుతూ మంత్రి కూడా అయ్యారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొని ధైర్యంగా నిలబడ్డారన్నారు. అందుకే ఆయన మరోసారి మంత్రి అయ్యారని గాడితప్పిన ఎక్సైజ్ శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు.

**సంగా తేజస్విని వాల్మీకి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

నిత్యసేవా మూర్తి ఎన్ టి ఆర్ ట్రస్టు ఛైర్మన్ నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు ఆంధ్రప్రదేశ్ తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు, టిడిపి నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**క్రమ శిక్షణకు మారుపేరు నారా భువనేశ్వరి**

మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను 116 కొబ్బరి కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సహనం, కర్మ శిక్షణకు మారుపేరు నారా భువనేశ్వరి అని నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి కొనియాడారు. నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో నారా భువనేశ్వరి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని 116 కొబ్బరికాయలు కొట్టి, దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో సుందర్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, రాష్ట్ర అధికార ప్రతినిధి దళావాయి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు, నాయకులు మేకా చంద్రబాబు, కమిటీ సభ్యులు చేపల హరి, జశ్వంత్ వ్యాస్, కదిరప్ప, కరుణాకర్, ఈడిగ నాగభూషణం, కరణం ప్రతాప్, బెస్త అంజి, బెస్త అశోక్, సాకే పవన్ , నరేష్, అమర్, సంగ పవన్ కుమార్, దుర్గా ప్రసాద్, సిరిశాల రాంబాబు, రమాదేవి, వరలక్ష్మీ, అయేషా, మాధవి,తెలుగు మహిళలు రమాదేవి, వరలక్ష్మీ, ఆయేషా, మాధవి, ఇంఛార్జ్ బెస్త ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం లో ఇబ్బందులు లేకుండా చూడాలి

### బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద రద్దీ కాకుండా చర్యలు తీసుకోవాలి -ఎప్పటికప్పుడు ఎల్డీఎం మానిటర్ చేయాలి

### టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం కలెక్టరేట్ ,జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**
తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద ఇబ్బందులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి ఎల్డిఎం నరేష్ రెడ్డి, వివిధ బ్యాంకుల జిల్లా కోఆర్డినేటర్లు, పోస్టాఫీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ అప్డేట్ చేయాలని, ఈకేవైసీ కావాలని, వివిధ



రకాల అప్డేషన్ జరుగుతోందని, ఎవరైనా పిల్లలు, తల్లులు చనిపోతే అప్డేషన్ మిగిలిపోయిన వారు ఆ ప్రక్రియలను చేసుకుంటున్నారని, ఈ ప్రక్రియలను పూర్తి చేసుకోవడానికి పిల్లలు, తల్లిదండ్రులు బ్యాంకులకు, పోస్టాఫీస్ లకు వస్తున్నారన్నారు. అయితే ఎలాంటి రద్దీ కాకుండా సమయాలను నిర్వహించాలని, అవసరమైతే అదనపు సమయాన్ని కేటాయించాలన్నారు. అదనపు షిఫ్ట్ లను ఏర్పాటు చేసి సెక్యూరిటీని ఉపయోగించి క్యూ లైన్ లను ఏర్పాటు చేసి నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లీడ్ జిల్లా మేనేజర్ తనిఖీ చేయాలని, ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. వీటిలో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## లింగాల వంతెన పై రాకపోకలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
సెప్టెంబర్ నెలలో వచ్చిన భారీ వరదలకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి మండలం లింగాల మున్నేరు వంతెన పూర్తిగా ధ్వంసం అయింది దానికి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు రాకపోకలు పూర్తిగా ఆగిపోవడంతో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిమెంటు పరిశ్రమ యజమానులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. అయినప్పటికీ కూడా వాహనాలు రద్దీ పెరగడం వలన ఇబ్బంది కలిగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రభుత్వం వారితో మాట్లాడి 2 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఆ నిధులతో గత నెల రోజులుగా లింగాల వంతెన మీద మరమ్మత్తు పనులు జరిగాయి, ఇటీవల మరమ్మత్తు పనులను కూడా ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. చిట్యాల వైపు భాగంలో ఇంకా 10 మీటర్ల మేర బాక్స్ కల్వర్టు పనులు కొనసాగుతున్నాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో బ్రిడ్జి పక్క నుండి డైవర్షన్ తీసుకుని రాకపోకలను అనుమతించడం జరిగింది. ఈరోజు రాకపోకలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తొండపు జగన్మోహన్రావు, పెద్ది రామారావు, చిట్టూరి రమేష్, వేముల శివ, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, బొబ్బిళ్ళపాటి ప్రసాద్, సత్తి బేతోలు, నెల్లూరి చిన్న శ్రీను, చెన్న బాలకృష్ణ, వడ్లమూడి అజేష్, దొడ్డ గోపాలరావు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం

### ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

### జనసేనను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలి మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
గ్రామ, మండల స్థాయిలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను , మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. ప్రసాదంపాడు గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు అల్లిన మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా దిమ్మను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జెండా దిమ్మను ఆవిష్కరించి బహిరంగ సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు పరిపాలనలో అభివృద్ధికి దూరంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిందన్నారు. రాజధాని లేని రాష్ట్రం అని చెప్పుకోవాల్సి వచ్చిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో అమరావతి రాజధాని పునః ప్రారంభం పనులు యుద్ధ ప్రతిపాదికన జరుగుతున్నట్లు వెల్లడించారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించిన ఏకైక రాజకీయ పార్టీ జనసేన అని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలతో జనసేన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. పార్టీ బలోపేతం అయితేనే జన సైనికులు అభివృద్ధిలోకి వస్తారని సూచించారు. డివిజన్,వార్డు, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పార్టీనీ బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని, త్వరలోనే జనసేన పార్టీ కమిటీలు ఏర్పాటు చేసి జనసేన సైనికులను, వీర మహిళలను ప్రోత్సహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గన్నవరం జనసేన పార్టీ ఇంచార్జ్ చలమల శెట్టి రమేష్ బాబు, ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, గన్నవరం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గరికపాటి శివశంకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మేకల స్వాతి, విజయవాడ రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు పొదిలి దుర్గారావు, నున్న జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు శీలం ఉమా, మండలం ఉపాధ్యక్షులు విజయ్ భాస్కర్, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గోవర్ధన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ముప్పా రాజా, టంకసాల సుబ్బారావు, రత్నం నాగేశ్వరరావు, గాదిరెడ్డి అమ్ములు, ప్రసాదంపాడు టీడీపీ నాయకులు సర్నాల బాలాజీ, గూడవల్లి నర్సయ్య, పోలిశెట్టి రమణ, బొప్పన్న హరికృష్ణ, విజయవాడ జనసేన పార్టీ రూరల్ మండలం కార్యవర్గ సభ్యులు, నున్న గ్రామ జన సైనికులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు "శక్తి" యాప్ ఓ రక్షణ కవచం..

### విద్యార్థులకు, ప్రజలకు శక్తి యాప్ గురించి విస్తృతంగా అవగాహన..





**మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్)జూన్ 20 :** జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మదనపల్లె చుట్టు ప్రక్కల పాఠశాలలు, కళాశాలల్లో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టి,మహిళల భద్రతకు శక్తి యాప్ ద్వారా శక్తి టీం బృందాలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కావడంతో శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలను విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తున్నారు. మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం అని తెలియజేశారు. గురువారం జిల్లాలోని పలు పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర రద్దీ ప్రదేశాలలో, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాలతో,శక్తి టీమ్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100,112 మరియు SOS బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని, పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు "శక్తి" వాట్సప్ నెంబర్ 7993485111 ను కూడా అందుబాటులోకి తేవడం జరిగిందని తెలియజేశారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక అయధం గా పనిచేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## కొత్త బానకచెర్ల గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

### 79 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం:- పాములపాడు ఎస్ఐ- కె.సురేష్ బాబు

**పాములపాడు జూన్ 20 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, కొత్త భానకచర్ల గ్రామము, బిసి కాలనీలో గుండ్రాళ్ళ.శివుడు, తండ్రి గుండ్రాళ్ళ.లింగన్న, అను అతను ఇంటి ముందర ఒక తెల్లటి ప్లాస్టిక్ సంచి పెట్టుకొని, ఇంటి ముందర నిలబడి మద్యం బాటిల్లు అమ్ముకుంటూ వుండగా ఎస్ఐ-కే. సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది సహాయముతో అదుపులోనికి తీసుకొని పంచాయతీదారుల సమక్షంలో అతని వద్ద వున్న తెల్లటి ప్లాస్టిక్ సంచిని తెరిచి చూడగా అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓల్డ్ అడ్మిరల్ ఫైన్ వీఎస్ఓపి బ్రాంది వి క్వార్టర్ బాటిల్స్ (180ఎంఎల్ ) మొత్తము 79 బాటిల్లు వున్నవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి లేకుండా అధిక మొత్తములో మద్యం బాటిల్లు కలిగి వుండుట మరియు అనుమతి లేకుండా గ్రామములో



అమ్ముట చట్టరీత్యా నేరమని తెలిపి గుండ్రాళ్ళ.శివుడును అరెస్టు చేసి 79 క్వార్టర్ బాటిల్స్ లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి, ఈ దినము అనగా 20.06.2025 వ తేదీన రిమాండుకు పంపడమైనది తెలిపారు. ఈ సంధర్భంగా పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు పాత్రికేయుల సమావేశములో మాట్లాడుతూ పాములపాడు మండలములో ఎవరైనా గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి లేకుండా అధిక మొత్తములో మద్యం బాటిల్లు కలిగి వుండుట మరియు అనుమతి లేకుండా గ్రామములో అమ్ముట చట్టరీత్యా నేరమని అన్నారు. ఆ విధంగా ఎవరైనా అక్రమంగా మద్యం బాటిల్లు అమ్మిన ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అరెస్టు చేసి, జైలుకు పంపుతామని హెచ్చరించడమైనదిఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, రైటర్ అల్లాబకాష్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఘనంగా రెవెన్యూ దినోత్సవం వేడుకలు

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 20**
రెవెన్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల ఎమ్మార్వో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు అందించే సేవల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. భూమి రికార్డుల నిర్వహణ,




పన్నుల వసూలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం రెవెన్యూ సిబ్బందికి ఆత్మీయ కలయికకు వేదికగా నిలిచింది, వారి సేవలను గుర్తించి అభినందించారు. ఈ వేడుకల్లో తహసీల్దార్ తో పాటు మండలంలోని పలు గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగించిన యాలాల ఎస్ఐ గిరి



**యాలాల జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
యాలాల పోలీస్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు ను బాధితులకు యాలాల ఎస్ ఐ గిరి అప్పగించారు. యాలాల పోలీసుస్టేషన్ పరిధిలోని దేవనూర్ గ్రామనికి చెందిన కృష్ణ, మెట్ల కుంట గ్రామానికి చెందిన బాలరాజ్, హాజీపూర్ గ్రామానికి చెందిన ఎండి ఇస్మాయిల్ వీరు తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్నారు. దీంతో వారు సిఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదుచేశారు. పోలీసులు అట్టి పోన్ లను రికవరి చేయడంతో శుక్రవారం వారందరినీ ఎస్ ఐ గిరి పోలీస్ స్టేషన్ కు పిలిచి పోన్ లను అందించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ గిరి మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నా, దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. సంబంధిత వివరాలు ఆయా పోలీస్‌స్టేషన్‌లో నమోదు అవుతాయని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ కొనుగోలు చేసిన సమయంలో తప్పనిసరిగా సంబంధిత బిల్లులు, ఐఎంఈఐ నెంబర్లు భద్రపరుచుకోవాలన్నారు.ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు, ఇతర ఆర్థిక నేరాలు పెరిగిపోతున్నందున మొబైల్ ఫోన్ల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు తిరిగి ఫోన్లోకి రావడంతో ఎస్సై కి కృతజ్ఞతలు తెలిపారు

# ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**



పెద్దపల్లి జిల్లా ఓదెల లోపెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు ఆలయానికి చేరుకున్న ఎంపీ కి గ్రామ ప్రజలు మరియు ఆలయ అర్చకులు పూర్ణ కుంబ స్వాగతం పలికారు.ఎంపీ గడ్డం వంశీ కృష్ణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఎంపీ ని తీర్థ ప్రసాదాలతో ఆశీర్వదించి, శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూఈ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు బాగా పండాలి. రైతులు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ మల్లికార్జున స్వామి ని కోరుకున్నాను అని అన్నారు రైతుల అభివృద్ధే నా ప్రయాణం అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పాల్గొన్నారు

# కిరాణా షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 21 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద మండలం శేరి దామరగిద్ద గ్రామానికి చెందిన ఓంకార్ రెడ్డి గారు నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల కో ఆప్షన్ సభ్యులు రఫీ, మాజీ ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్, మండల సోషల్ మీడియా కన్వీనర్ సూర్య ప్రకాశ్ రెడ్డి, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,నాయకులు సంగారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీధర్ పటేల్,కిరణ్ కుమార్ పాటిల్, లక్ష్మణ్, విజయ్ పాల్ రెడ్డి, గణపతి రావు పటేల్, సంగారెడ్డి,తదితరులు ఉన్నారు.

# వీరశైవ కళ్యాణ మండపం పునర్నిర్మాణానికి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చేయూత

## రూ.20 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపిన సమాజం సభ్యులు





**తాండూరు జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)** వీరశైవ కళ్యాణ మండపం పునర్నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తన నిధుల నుంచి రూ.20 లక్షలుఅందించనున్నట్లు ప్రకటించారు. వీరశైవ సమాజం కు చెందిన కళ్యాణ మండపం ప్రమాదవశాత్తు ఇటీవల అగ్నిప్రమాదానికి గురై మంటపంలోని ఫర్నిచర్ కుర్చీలు, తదితర ఎలక్ట్రానిక్ కూలర్లు కాలి బుడిద అయ్యాయి. విషయం తెలిసిన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శుక్రవారం కళ్యాణ మండపంను టీపీసీసీ ప్రచార కమిటీ కరణం పురుషోత్తం రావు, సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ వీరశైవసమాజం అధ్యక్షులు ఆర్ బసవరాజ్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ లతో కలిసి సందర్శించారుకళ్యాణమండపంలో ప్రమాదం ఏ విధంగా జరిగిందో అనే విషయాన్ని పై ఆరా తీసి వివరాలను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా చిప్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ
పేద ప్రజల కోసం వీరశైవ సమాజం ఫంక్షన్ హాల్ ను తక్కువ ధరకు ఉచితంగా కూడా అందించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు సమాజంలో ఉన్న నిరుపేదలను సమాజం ఆదుకోవడం జరిగిందని కూడా తెలిపారు మరోవైపు సమాజానికి తాను అందించిన తోడ్పాటును వివరించారు.ఇదే క్రమంలో ఎల్లప్పుడూ సమాజ అభివృద్ధి కోసం తోడ్పాటు అందిస్తామని చెబుతూ ఫంక్షన్ హాల్ పునర్ నిర్మాణం కోసం రూ. 20 లక్షలు అందిస్తానని ప్రకటించారు.
మరో వైపు సమాజం సభ్యులు మాట్లాడుతూ గతంలో మహేందర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు నిర్మాణాల, సీసీ రోడ్లు , విద్యార్థులకు శిక్షణ కోసం సుమారుగా 25 లక్షలు అందించినట్లు వీరశైవ సమాజ్ నాయకులు గుర్తు చేశారు. తాజాగా ఆర్థిక సాయం ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం నాయకులు తంబాకు చంద్రశేఖర్, గణపురం శంకర్, దిబ్బల్లి గౌరీ శంకర్, నిర్ణి చంద్రశేఖర్, బీదర్ శేఖర్, గంగ శ్రావణ్, వాలి శ్రవణ్, యువజన దళ్ అధ్యక్ష కార్యదర్శులు శశాంక్, ఎం. చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బిర్కిట్ రఘు, మరియు శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్డును ధ్వంసం చేసిన వారి పై చర్యలు తీసుకోండి

## డీఎస్పీకి ఫిర్యాదు చేసిన కేవీపీఎస్ నాయకులు





**యాలాల జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
దళిత స్మశాన వాటికను కబ్జా చేయడమే కాకుండా స్మశాన వాటికకు వెళ్లే రహదారి సిసి రోడ్డును ధ్వంసం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే వారి పై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. యాలాల మండలం రస్నాం గ్రామంలో దళితల స్మశాన వాటికను కబ్జా చేసి స్మశాన వాటికకు వెళ్లే సిసి రోడ్డును కొందరు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న దళిత సంఘ నాయకులు శుక్రవారం తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కె.వి.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య మాట్లాడుతూ రాష్ట్రం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 129లో గల ఎస్సీ స్మశాన వాటికను కొందరు కబ్జా చేయడమే కాకుండా స్మశాన వాటికకు వెళ్లే దారి సిసి రోడ్డును ధ్వంసం చేశారని అన్నారు. ధ్వంసం చేసిన వారిని దళితులు ప్రశ్నించగా వారిని కులం పేరుతో కొందరు దూషించారని ఆరోపించారు.
అలాంటి వారిపై పోలీసులు వెంటనే దర్యాప్తు జరిపి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్పీకి ఫిర్యాదు అందజేసిన వారిలో ఆశప్ప సత్తి భాస్కర్ బాలప్ప సాయిలు లక్ష్మప్ప అంజిలయ్య తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూర్గుల పోచయ్య ,ఎంపీడీవో రమేష్ బాబు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 21 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గ కల్హేర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లకు గాను భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.నారాయణఖేడ్ శాసన సభ సభ్యులు పి. సంజీవరెడ్డి గారి ఆదేశాలతో మండ లకేంద్రమైన కల్హేర్ గ్రామంలో శుక్రవారం నాడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు బూర్గుల పోచయ్య మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్పటికి బీద,బడుగు, బలహీన వర్గాలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. నేడు మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీద వర్గాల అభివృద్దే ద్యేయంగా ముందుకు వెళు న్న దని అందులో భాగంగానే ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చెపట్టిందని, అదేవిధంగా నిరు పేదలైన కుటుంబాలకు ఇళ్లు నిర్మాణంలో భాగంగా నేడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మండల కోప్షన్ మెంబర్ ఎండి సర్దార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, జి. దేవదాస్, మాజీ పి,ఎ, సి, ఎస్ ఛైర్మెన్ యం. వీర్ శెట్టి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు



పి. వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ ఫయ్యాం, గ్రామ కార్య దర్శి కృష్ణ చారి, పిట్ల. శంకర్, వడ్ల అనిల్,గ్రామ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరుడి. రాఘవేందర్, అరిగే. నాగరాజ్, జి.రఘువీర్, పి.మహేశ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కేశి గౌండ , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 21 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం పొమ్యు నాయక్ తండకు చెందిన కేతావత్ రమేష్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 8500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, వెంకట్ నాయక్, రామ్ సింగ్ తదితరులు ఉన్నారు

# రాష్ట్రపతి ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎం.పి బస్తిపాటి నాగరాజు సోషల్ మీడియా ద్వారా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు..ప్రజా సేవ , సామాజిక న్యాయం , సమ్మిళిత అభివృద్ధి పట్ల ముర్ము గారి ఆచంచలమైన నిబద్ధత అందరికి బలాన్నిస్తుందని ... ఆమెకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాధించాలని ప్రార్థిస్తున్నానని ఎక్స్ ద్వారా తెలిపారు..

# మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
TPCC అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను హైద్రాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిశారు రెపు బాధ్యతలు తీసుకుంటున్నా సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తజనం మధ్య పల్లకిలో విహరించిన మహానందీశ్వరుడు





**మహానంది, జూన్ 20, (రిపబ్లిక్ న్యూస్):**మహానందిలో శుక్రవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఆలయ ఇన్ స్పెక్టర్ పి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని,హనుమంతు శర్మ,అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య చౌదరి భౌతికాయానికి నివాళులు అర్పించిన కుప్పం టిడిపి నాయకులు





**కుప్పం( రిపబ్లిక్ న్యూస్) జూన్ 20**
కుప్పం కడ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య సంతాపన వ్యక్తపరుస్తూ ఆయన ఆత్మకు శాంతి చేరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులకి మా ప్రాగడ సానుభూతి వ్యక్తపరుస్తున్నాము మీ ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయినందుకు చాలా బాధగా ఉందని కుప్పం నియోజకవర్గ తరపున భారీ సంఖ్యలో టిడిపి నాయకులందరూ ఈ కార్యక్రమానికి %ణ=%, సురేష్ బాబు విస్తృత కమిటీ చైర్మన్,రవి, గాజుల గోపి,రవి నాయక్ మున్సిపాలిటీ ఇన్చార్జి, రాజ్ కుమార్,వినయ్ టిటిడి బోర్డు నెంబర్ శాంతారామ్,,శెట్టిపల్లి సర్పంచ్ ఎల్లప్ప కుప్పం మహిళా అధ్యక్షురాలు వసంతమ్మ కుప్పం నుండి టిడిపి నాయకులు భారీ సంఖ్యలో వెళ్లి నివాళులు అర్పించునారు

# ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య చౌదరి భౌతికాయానికి నివాళులు అర్పించిన కుప్పం టిడిపి నాయకులు

**శాంతిపురం ( రిపబ్లిక్ న్యూస్) జూన్ 20**
కుప్పం కడ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య సంతాపన వ్యక్తపరుస్తూ ఆయన ఆత్మకు శాంతి చేరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులకి మా ప్రాగడ సానుభూతి వ్యక్తపరుస్తున్నాము మీ ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయినందుకు చాలా బాధగా ఉందని శాంతిపురం నుండి భారీ సంఖ్యలో శాంతిపురం మండల అధ్యక్షులు భావ్యం విశ్వనాథ నాయుడు శేఖర్ గోపాల్ చిట్టి నాయుడు ఈడిగ రమేష్, ఈ కార్యక్రమానికి,భారీ సంఖ్యలో వెళ్లి నివాళులు అర్పించునారు





# రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో ఉండాలి

## సేవలో.. రెవెన్యూది కీలకపాత్ర - ఏపీ రెవెన్యూ శాఖలో నూతన సంస్కరణలు -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, ప్రతినిధి జూన్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో రెవెన్యూ డే సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడంలో రెవెన్యూ శాఖ ది కీలకమైన పాత్రని , లా అండ్ ఆర్డర్, విపత్తు నిర్వహణ, ఫైల్స్ నిర్వహణ తదితర పబ్లిక్ కి సంబంధించి ఏ సర్వీసు అయినా మొట్టమొదటిగా ఉండే శాఖ రెవెన్యూ శాఖ అన్నారు. బ్యాంక్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అనుసంధానంతో లోన్ ఛార్జ్ క్రియేషన్ మాడ్యుల్ సాఫ్టేర్ తెచ్చామన్నారు. ఈ యాప్ కి జాతీయ స్థాయిలో రెవెన్యూ డిపార్ట్మెంట్ కి అవార్డ్ వచ్చిందన్నారు.

**ప్రలోభాలు..ఒత్తిడి అధిగమించాలి: జేసీ బి.నవ్య**

అనంతరం జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అతి ప్రాచీనమైన శాఖ అన్నారు.. దాదాపు అన్ని ప్రభుత్వ శాఖల విభాగాలు ఈ శాఖ నుండి ఉద్భవించినవే అని, ప్రజలతో మమేకమైనది రెవెన్యూ శాఖ అన్నారు.. అత్యధికంగా ప్రజలకు కావలసిన పనులు, వారి సమస్యల బాధ్యతలు మోయవలసిన శాఖ రెవెన్యూ శాఖ అన్నారు.. ఈ శాఖలో ప్రలోభాలు,వత్తిడి అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించి పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

**శ్రీరామదాసు ఆదర్శం : ఇన్చార్జ్ డీఆర్ఓ వెంకటేశ్వర్లు**

ఆ తరువాత ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో శ్రీరామదాసు ( కంచర్ల గోపన్న ) భద్రాచలం తహసీల్దారుగా బాధ్యతలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని రెవెన్యూ శాఖ సిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం మనం చేస్తున్న అన్ని ఆన్లైన్ సేవలు దాదాపు మన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారి ఆధ్వర్యంలో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

**విశ్రాంత ఉద్యోగులకు సన్మానం..**

అనంతరం విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు శ్రీమతి శశిదేవి, క్రిస్టఫర్, జయన్న, విజయుడు, హుస్సేన్, రమణ, ఆదినారాయణ, రామన్న, ఎల్ల రాముడు తదితరులను రెవెన్యూ సంఘం తరఫున కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు.

**ఉద్యోగుల రక్తదానం..**

అంతకముందు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో రెవెన్యూ డే సందర్భంగా రెవిన్యూ ఉద్యోగుల రక్తదాన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ లను అందచేశారు. సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, అజయ్ కుమార్ , కొండయ్య, నాగ ప్రసన్న, సునీతా బాయ్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ రాముడు, కల్లూరు

# శక్తి యాప్ డౌన్లోడ్, రిజిస్ట్రేషన్, ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన

## మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు




**నంద్యాల క్రైం, జూన్ 20, (రిపబ్లిక్ న్యూస్):** డిస్టిక్ హెడ్ క్వార్టర్, సబ్ డివిజనల్ శక్తి టీం ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ జయరాం తన సిబ్బందితో ఎన్జిఓ కాలనీ నలంద కాలేజ్ నందు శుక్రవారం అక్కడ చదువుతున్న ఆడపిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి తద్వారా శక్తి టీం ప్రాధాన్యత 112, 1930 సైబర్ నేరాలపై అవగాహన ఫోక్సో చట్టాలపై అవగాహన చైల్డ్ మ్యారేజెస్ ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. వన్ స్టాప్ సెంటర్ ప్రాధాన్యత గురించి వాళ్లకు అవగాహన కల్పించడం జరిగినది. అమ్మాయిల సెల్ ఫోన్లలో శక్తి యాప్ లో డౌన్లోడ్ చేసుకోవాలని వారికి శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత గురించి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా సబ్ డివిజనల్ శక్తి టీం మరియు డిస్టిక్ హెడ్ క్వార్టర్ శక్తి టీం సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి సహకరించిన నలంద కాలేజ్ ప్రిన్సిపాల్ని అభినందించడం జరిగినది.

# రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి

## సిపిఎం కామ్రేడ్ రాంభూపాల్ రెడ్డి

**అనంతపురం అర్బన్, జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**



అర్బన్ నియోజకవర్గం లోని రాజీవ్ కాలనీ మాజీ సర్పంచ్ హుస్సేన్ గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం రాజీవ్ కాలనీలో ఆయన భౌతిక కాయానికి సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ మృతి పట్ల సిపిఎం నాయకులు, కార్యవర్గ సభ్యులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. హుస్సేన్ దాదాపు 30 సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో క్రియాశీలక వ్యక్తిగా ఎదిగారు. సిపిఐ పార్టీలో రెండుసార్లు రాజీవ్ కాలనీ సర్పంచ్ గా గెలుపొందాడు. సిపిఐ పార్టీలో తన భార్య ఒకసారి సర్పంచిగా గెలుపొందింది. అయితే సిపిఎం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రస్తుతం హుస్సేన్ భార్య రాజీవ్ కాలనీ సర్పంచ్ గా ఉన్నారు. కొడుకు బిటెక్, కూతురు ఎం బి బి ఎస్ చదువులు కొనసాగిస్తున్నారు. హుస్సేన్ కుటుంబం దాదాపుగా రాజీవ్ కాలనీకి నాలుగు సార్లు సర్పంచ్ గా ఎన్నికయ్యారు. నగర కార్యదర్శి వి. రామిరెడ్డి, సి ఐ టి యు వెంకట్, నారాయణ, మసూద్,వెంకట, డేవిడ్, వెంకటప్ప, వలి, నూరుల్లా, ప్రకాష్ రెడ్డి,ఫ్రిజ్ రాజు, శ్రీనివాసులు, రాము, భాష, రామంజి తో పాటు పలువురు కార్యకర్తలు సంతాపం తెలిపారు.

# పొగాకు రైతులను ఆదుకోండి..

## -కలెక్టర్ విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి



పొగాకు కొనుగోలు చేపట్టి రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలు చేపట్టకపోతే రైతులు మరీ ముఖ్యంగా కౌలు రైతులు పరిస్థితి చాలా దీనంగా మారుతున్న నేపథ్యంలో, ఈ పంట కొనుగోలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని నంద్యాల జిల్లా రైతులను ఆదుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి గారికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నంద్యాల జిల్లాలోని పలు మండలాలకు చెందిన పొగాకు ఉత్పత్తి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ గారిని కలిసి పొగాకు రైతుల కష్టాలను, ఇబ్బందులను కలెక్టర్ గారికి బొజ్జా వివరించారు.

నంద్యాల జిల్లాలో పొగాకు పంట సాగుబడి ఆరు దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది. పొగాకు పంటను వివిధ కంపెనీలు నంద్యాల, ఓర్వకల్లు, చిలకలూరిపేట తదితర కేంద్రాలలో కొనుగోలును కొనసాగిస్తున్నాయి. కంపెనీలు రాతపూర్వకంగా, మౌఖికంగా చేసుకున్న ఒప్పందాల ప్రకారమే కాకుండా, వ్యవస్థీకృతం కానీ ఏజెంట్ల ద్వారా కూడా పొగాకు కొనుగోలు దశాబ్ద కాలంగా కొనసాగిస్తూనే ఉన్నాయని ఈ విధాన ప్రకారమే నంద్యాల జిల్లాలో రైతులు ప్రధానంగా "%ఖఖీజ%" రకం పొగాకు సాగు చేయడం జరిగిందని ఆయన వివరించారు. కానీ గతంలో అనేక దశాబ్దాలుగా కొనుగోలు చేసిన కంపెనీలు వారి యొక్క వ్యవస్థీకృతం కానీ ఏజెంట్లు ఈ సంవత్సరం రైతుల పండించిన పొగాకు కొనుగోలు పై ఆసక్తి చూపడం లేదని తెలిపారు. ఈ విధంగా కొనుగోలు చేయని %ఖఖీజ% రకం పొగాకు సుమారుగా 40000 క్వింటాళ్లు ఉంటుందని, కొనుగోలు జరగక రైతుల వద్ద మిగిలిపోయిన పొగాకు సుమారు 60 కోట్ల రూపాయల విలువ ఉంటుందని, రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలు చేపట్టకపోతే రైతులు మరీ ముఖ్యంగా కౌలు రైతులు పరిస్థితి చాలా దీనంగా మారుతున్న నేపథ్యంలో, ఈ పంట కొనుగోలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి ఆయన విజ్ఞప్తి చేసారు. పండిన పొగాకు పంటను వాతావరణం నుండి రక్షించుకునే ఏర్పాటులో భాగంగా పంట పొలాలలోనే తాత్కాలిక ప్లాస్టిక్ సీట్ల క్రిందనే రైతులు నిలువ చేసుకొని ఉన్నారనీ, వర్షాకాలం మొదలైన నేపథ్యంలో ఈ పంటను రక్షించుకోవడం మరియు ఈ సంవత్సరానికి పంట పొలాలను తయారు చేసుకోవడానికి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను ఆయన కలెక్టర్ గారి దృష్టికి తీసుకొచ్చారు. అంతేగాక తెచ్చిన అప్పులు తీర్చుడానికి, ఈ సంవత్సరం పంట పెట్టుబడులకు కూడా ఈ పొగాకు తక్షణమే అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులకు ఉందని కావున రైతుల దగ్గర ఉన్న పొగాకును కంపెనీల ద్వారా తక్షణమే కొనుగోలు చేయించడం ద్వారా గాని లేదా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనీ ఈ విషయంలో కలెక్టర్ గారు ప్రతేక చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ విషయమై కలెక్టర్ గారు నంద్యాల జిల్లాలో పొగాకు రైతుల కష్టాలపై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వానికి తెలియచేయడమేగాక, పొగాకు కంపెనీ వారితో సంప్రదించి రైతులను ఆదుకుంటామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారితో నివేదిక తెప్పించుకుని ఉన్నతాధికారులకు పంపిస్తామని కలెక్టర్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మరియుకలెక్టర్ గారిని కలిసిన బృందంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, పొగాకు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు అమరేంద్రారెడ్డి, మధుసూధన్ రెడ్డి, చిన్న గోకారి, వెంకటసుబ్బయ్య, మధుగోపాల్, క్రిష్ణమహేశ్వరరెడ్డి, శ్రీనివాసులు మరియు వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం,జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**




కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం రాత్రి రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రెవెన్యూ దినోత్సవం సందర్భంగా పెద్ద కేక్ ను జిల్లా కలెక్టర్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలకు రెవెన్యూ మాతృ శాఖ లాంటిదన్నారు. పరిపాలనలో రెవెన్యూ శాఖ పెద్దన్న పాత్ర పోషిస్తే.. రెవెన్యూ ఉద్యోగులు వెన్నెముక లాంటివారన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పాలన సమర్థవంతంగా నిర్వహించడంలో రెవెన్యూ శాఖ కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇతర శాఖలతో పోటీపడి పని చేయాలని, మారిన పరిస్థితులలో కూడా రెవెన్యూ ఉద్యోగులు కర్తవ్యాన్ని చక్కగా నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ ఇక్కడ పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో రెవెన్యూ సేవలు మరింత బాగా అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, విశ్రాంత రెవెన్యూ అధికారులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, ఆర్డీఓ కేశవనాయుడు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, ఏపీఆర్ఎస్ఏ అధ్యక్షులు నాగ దివాకర్ రావు, ఏపీజెఏసి మహిళా చైర్మన్ సురేఖారావు, రెవెన్యూ స్పోర్ట్స్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, రెవెన్యూ సొసైటీ ట్రెజరర్ సంజీవరాయుడు, కలెక్టరేట్ రెవెన్యూ ప్రెసిడెంట్ హరిప్రసాద్, ఏఓ అలెగ్జాండర్, తహసీల్దార్ లు శ్రీధర్ మూర్తి, బాలాజీ, రజాక్ వలీ, ఈశ్వరయ్యశెట్టి, రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా గడిచిన 48 గంటల్లో జిల్లాలో విస్తృత తనిఖీలు




**నంద్యాల క్రైం, జూన్ 20, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా గడిచిన 48 గంటలలో నిర్మానుష్య ప్రదేశాలు, తోటలు, పట్టణ/ గ్రామ శివారు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా మరియు విస్తృత తనిఖీల ద్వారా 116 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలో పోతుదొడ్డి గ్రామం నందు కోడి పందాలు నిర్వహిస్తున్న ఆడుతున్న 04 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 2కోళ్లను, 1800/- రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నాటు సారా నిర్మూలనలో భాగంగా నాటు సారా విక్రయదారులపై 02 కేసులు నమోదు నమోదు చేసి 94 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. గ్రామాలలో సారా విక్రయ దారులకు మరియు ప్రజలకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలపై పోలీసు అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలను నివారించుటలో భాగంగా మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 469 మందికి 2,99,810/-రూపాయల జరిమాన విధించడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన 57 మంది పైన చట్ట ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గ్రామసభలు నిర్వహించి గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా అందరూ ఐకమత్యంతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసు వారిని సంప్రదించాలని వారు పరిష్కారం చూపిస్తారని తెలియజేశారు అంతేకాక రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్ నేరాలు బాల్యవివాహాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటి గురించి ప్రజలలో చైతన్యం కలిగించడం జరిగింది. జిల్లాలో ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పండుగ వాతావరణం లో అంతర్జాతీయ యోగా నిర్వహణ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం కలెక్టరేట్ జూన్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**




జిల్లాలో ఆహ్లాదకరమైన ఒక పండుగ వాతావరణంలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ నేపథ్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ తో కలసి జిల్లా లో నేడు ఉదయం 7 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు నిర్వహించే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉత్సవాల నిర్వహణ పై అందరు జిల్లా అధికారులు,యం పి డి ఓ లు,తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, యం ఈ ఓ లు, మండల ప్రత్యేక అధికారులు, విద్య సహాయకులు,పి డి లు మరియు పి ఈ టీలు పంచాయతీ సెక్రటరీ లు,డిజిటల్ అసిస్టెంట్లు తో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ఉదయం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో బాగంగా జిల్లాలో ఆహ్లాదకరమైన ఒక పండుగ వాతావరణం లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలలో జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు, మండల,గ్రామ స్థాయి అధికారులు అందరు బాగా పనిచేయడం జరిగిందని, నేడు ఉదయం జరిగే కార్యక్రమం చాలా ముఖ్యమైనది కనుక అందరు చిత్త శుద్ధితో పని చేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకోని యోగా కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరిని వంద శాతం మ్యాపింగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేడు ఉదయం 6 గంటల కల్లా వెన్యూ లో యోగాసనం ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనే వారు హాజరుకావాలన్నారు. రిజిస్ట్రేషన్ అయ్యిన వెన్యూలోనే యోగా కార్యక్రమాలు నిర్వహించాలని వెన్యూ ఇంచార్జిలను ఆదేశించారు. ఉదయం అందరు యోగాసనాలు చేసేటప్పుడు అందరు కనపడే విదంగా తీసిన 3 ఫొటోలు యాప్ నందు అప్ లోడు చేయాలని వీడియోలు అప్ లోడ్ చేయరాదని తెలిపారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని వెన్యూ ఇన్చార్జిలకి ఏమైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో ఉదయం 6 గంటల కల్లా టీచర్లు హాజరు కావాలని 7 గంటల కల్లా హాజరు వేయాలని, ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగాసనాలు వేయాలని అనంతరం పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ పెట్టాలని, ఉదయం 9.30 నుండి 12.30 వరకు స్కూల్ నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమం పట్టణంలోని పిటిసి గ్రౌండ్ నందు యోగాసనాలపై ఆసక్తి కలిగిన ఐదు వేల మంది ప్రజలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 6 గం.ల కల్లా వారు వెన్యూ కి చేరుకోవాలని అన్నారు. జిల్లాలో నెల రోజుల పాటు జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు, మండల,గ్రామ స్థాయి అధికారులు అందరు బాగా పనిచేయడం జరిగిందని, నేడు ఉదయం జరిగే కార్యక్రమం చాలా ముఖ్యమైనది కనుక అందరు చిత్త శుద్ధితో పని చేసి విజయవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకోని నేడు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం నందు నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరిని మ్యాపింగ్ సంబంధి పూర్తి చేయాలని సంబంధిత వెన్యూ ఇన్చార్జిలను ఆదేశించారు.

వెన్యూ నందు డయాస్ తో పాటుగా మైక్, బ్యాక్ డ్రాప్, డ్వాక్రా సంఘాల మహిళ ల చే ముగ్గులు వేయించాలి, త్రాగునీరు ఏర్పాటు చేయాలని వెన్యు ఇంఛార్జీలను ఆదేశించారు. ఒక గ్రిడ్ నందు 25 మంది ఉండేలా చూడాలని,25 మందికి అవసరమైన టి షర్ట్స్,కాప్స్,సర్టిఫికెట్లు ను గ్రిడ్ ఇన్చార్జిల కు అందజేయాలని,యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన పత్రికలను అందరికి అందజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి ఆదేశించారు. మీడియాకు ఆహ్వాన పత్రికను అందజేయాలని,ఫొటోస్ ,వీడియో తీయించాలని డి ఐ పి ఆర్ ఓ ను ఆదేశించారు. పి టి సి గ్రౌండు నందు వాహనాల పార్కింగ్ ఏర్పాటు ను ల్యాండ్, సర్వే ఏ డి ని ఆదేశించారు. పి టి సి గ్రౌండ్ నందు 3 గేట్లు ఓపెన్ చేసి ఉంచాలని పోలీస్ సిబ్బందితో పాటు ఎన్ ఎస్ ఎస్, యన్ సి సి అందుబాటు లో ఉంచాలని సంబందించిత అధికారుల ను ఆదేశించారు. విశాఖపట్నం లో నిర్వహించే 21 వ అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమంలో జిల్లా నుండి 8 మంది విశాఖపట్నం కు వెల్లాడమైనది,వీరికుటుంబ సభ్యులను పి టి సి గ్రౌండ్ కు ఆహ్వానించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com